జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :266 పేజీలు 8 వెల : 5 ఆదివారం 15 జూన్ 2025



జాతీయ దినపత్రిక

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




# హైటెక్స్‌లో సినీ సందడి

**అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక**

**తరలివచ్చిన తెలుగు తారా లోకం**

**అల్లు అర్జు, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత**

**గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన**

**సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్**

**తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..**

హైదరాబాద్: తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు– పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు.



# అవినీతి రుజువైతే చర్యలే

**నీతిమంతమైన పాలన లక్ష్యం**

**10 ముఖ్య సమస్యలపై దృష్టి పెట్టాలి**

**ప్రభుత్వ శాఖల్లో అవినీతిని సహించేది లేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడైనా అవినీతి జరిగినట్లు రుజువైతే అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.**

అమరావతి: ప్రభుత్వ శాఖల్లో అవినీతిని సహించేది లేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడైనా అవినీతి జరిగినట్లు రుజువైతే అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏడాది పాలన.. వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల నుంచి వ్యక్తమైన అభిప్రాయాలపై ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం అధికారులతో శనివారం సమీక్షించారు. 'ప్రజాభిప్రాయ సేకరణపై సాంకేతిక ఆడిటింగ్ చేయాలి. సమస్యలు ఉన్నచోట సంతృప్తి పెంచేలా చూడాలి. సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారుల్లాంటి ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలి. ఉద్యోగకల్పనపై స్పష్టమైన సమాచారం ఉండాలి. దివ్యాంగులు, వృద్ధులకు సరకులు ఇంటివద్దే అందించడంలో సేవలను మెరుగుపరచాలి. ఉచిత ఇసుక విధానం అమలుపై ప్రాంతాలవారీగా ఉన్న సమస్యలపై అధ్యయనం చేయాలి' అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తమైందని అధికారులు సీఎంకు వివరించారు.

ఏపీ సీఎం చంద్రబాబుతో సినీ ప్రముఖుల

## సమావేశం వాయిదా

ఇంటర్నెట్‌డెస్క్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన సినీ ప్రముఖులు సమావేశం వాయిదా పడింది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 15న సాయంత్రం 4 గంటలకు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఈ సమావేశం జరగాల్సి ఉంది. అయితే.. షూటింగ్‌ల కారణంగా పలువురు ఇతర ప్రాంతాల్లో ఉండటం, ముఖ్యమైన పెద్దలు అందుబాటులో లేకపోవడంతో సమావేశం వాయిదా పడినట్టు సమాచారం.



2లో..

# మహిళలను కించపరిస్తే చర్యలు తప్పవు

**కూటమి ప్రభుత్వంపై జగన్ కుట్రలు**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా చర్యలు**

**జగన్ కుట్రలను రాష్ట్రంలో సాగనివ్వబోం**

**మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత**



2లో..

## నేటితో ముగియనున్న వేట

# నిషేధ కాలం..

**సిఎంతో మాట్లాడి ఖరారు చేయించే ఆలోచన**

**మామిడి రైతులకు అండగా ఉండేలా చర్యలు**

**రైతులతో భేటీ అయిన మంత్రి అచ్చన్నాయుడు**



## ప్రధాని మోదీ విశాఖ పర్యటన

# ఖరారు

**ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటన ఖరారైంది. ఈనెల 21న విశాఖలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మోదీ పాల్గొననున్నారు.**

విశాఖపట్నం: ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటన ఖరారైంది. ఈనెల 21న విశాఖలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మోదీ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. 20న సాయంత్రం భువనేశ్వర్ నుంచి ప్రధాని విశాఖ చేరుకుని తూర్పునౌకాదళం అతిథి గృహంలో బస చేస్తారు. 21న ఉదయం 6:30 నుంచి 7:45 గంటల వరకు విశాఖ సాగరతీరంలోని ఆర్కే బీచ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటారు. అదే రోజు ఉదయం 11:50 గంటలకు విశాఖ నుంచి దిల్లీ బయలుదేరతారు.ఈ నెల 21న విశాఖలో ప్రపంచ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ప్రధానితోపాటు 5 లక్షలు మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి వెయ్యి మందికి ఒక బ్లాక్ ఏర్పాటు చేసి, ఒక యోగా ట్రైనర్‌ను అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందించారు. ఇందుకోసం ఆంధ్రా వర్సిటీ, కేంద్ర ఆయుష్ విభాగాలతోపాటు రాష్ట్ర క్రీడా సంస్థ నిపుణులు విశాఖలో శిక్షణ ఇస్తున్నారు.



2లో..

# కూర్మ గ్రామంలో అగ్నిప్రమాదంపై అనుమానాలు

**ఆ కోణంలోనూ దర్యాప్తు చేపడతాం**

**అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం పవన్**



ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ ఓఎస్‌డీ ప్రభాకర్‌రావు సిట్ ఎదుట మూడోసారి విచారణకు హాజరయ్యారు.

2లో..

**ఫోన్ ట్యాపింగ్ కేసులో మూడోసారి సిట్ విచారణకు ప్రభాకర్‌రావు**

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# 42శాతం బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు



**హైదరాబాద్:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఊరుకోబోమని రేవంత్ సర్కారును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్‌లో పెద్ద సంఖ్యలో చేరారు. వారికి కండువా కప్పి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థి లోకం కదిలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండి కొట్లాడారని.. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారన్నారు. అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని.. సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలన్నారు. బీసీ బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగానే.. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచన సరికాదన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్లకు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కర్నాటకలో కులగణన ఎలా చేయాలో అక్కడి సీఎం సిద్దరామయ్యకు నేర్పించానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని.. సీఎం ఈ ప్రకటన చేసిన గంట సేపటికే కాంగ్రెస్ అధికారికంగా ఒక ఫోటో విడుదల చేసిందని.. ఆ ఫోటోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారని.. రేవంత్ రెడ్డి మాత్రం లేరన్నారు. దీన్ని బట్టే రేవంత్ రెడ్డి ఎన్ని అబద్దాలు ఆడుతున్నారో అర్థమవుతుందన్నారు. రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడు తున్నారని.. దర్శనాల సంగతి పక్కనబెట్టి ప్రజా సమస్యలపై సీఎం దృష్టిపెట్టాలని సూచించారు.
ఆర్ఎస్ఎస్ స్కూల్, టీడీపీ కాలేజీలో చదువుకున్నానని.. జాబ్ కాంగ్రెస్ లో చేస్తున్నానని సీఎం అన్నారని.. చేస్తున్న జాబ్‌లో కూడా రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారని.. కనీసం మంత్రివర్గాన్ని కూర్పు చేసుకోలేని సీఎం రేవంత్ రెడ్డి అని.. ఇంత అసమర్థ, బలహీన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఇంత బలహీనంగా లేకుండేనని.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలు, విద్యారంగ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని.. దాదాపు రూ.8వేల కోట్ల మేర ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని.. తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్య భరోసా కార్డులు పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని విస్మరిస్తోందని.. తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం మెరుపులా పనిచేయాలని సూచించారు.

# జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ



**హైదరాబాద్:** నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని..
బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు- పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.

# కూర్మ గ్రామంలో అగ్నిప్రమాదంపై అనుమానాలు



**అమరావతి:** శ్రీకాకుళం జిల్లా కూర్మ గ్రామంలో అగ్నిప్రమాద ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ప్రమాద ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఆధునిక హంగులు లేకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్ట కరమన్నారు. అగ్నిప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైందని తెలిపారు. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారని అన్నారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.
ఇటీవల కూర్మ గ్రామంలోని ఆధ్మాత్మిక ప్రసంగాలు చేసే రాధాకృష్ణ మందిరంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో విలువైన గ్రంథాలు, పుస్తకాలు అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు రూ.50 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం రంగంలోకి దిగి పలు ఆధారాలను సేకరించాయి. గతంలోనూ దుండుగులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని నిర్వాహకులు తెలిపారు.

# మధ్యప్రదేశ్ ఎన్‌కౌంటర్ నలుగురు మావోల మృతి



భోపాల్:మధ్యప్రదేశ్‌లోని బాలా ఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఆ అటవీ ప్రాంతంలో వారు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో భద్రతా బలగాలను మావోయిస్టులు గమనించడంతో.. వారిపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టు-కోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాలోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు- తెలుస్తోంది.
ఈ నేపథ్యంలో ఆ యా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇంకోవైపు 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో వారి నిర్మూలన కోసం కేంద్రం వ్యూహాత్మకంగా ఆడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోయిస్టులు చేసిన విన్నపాన్ని అటు- కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు- ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

# బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం



హైదరాబాద్: గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి- బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీ-ఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం అన్నారు.-

# నేటితో ముగియనున్న వేట నిషేధ కాలం..



**తిరుపతి:** తిరుమల అన్న ప్రసాదంలో ఇతర పుణ్యక్షేత్రాల్లో మధ్యాహ్నం ఒక గ్లాస్ మ్యాంగో జ్యూస్ ప్యాకెట్ అందించేందుకు ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతున్నామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మామిడి సాగుతో పాటు ఇతర లాభసాటి పంటలపై రైతులు దృష్టి సారించాలని కోరారు. గుజ్జు పరిశ్రమలు రైతులను ఇబ్బందులు గురిచేస్తున్నాయని అన్నారు. పాకాల మండలం దామలచెరువులో మామిడి రైతులు, వ్యాపారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 5లక్షల హెక్టార్లకు పైగా మామిడి సాగు అవుతుందన్నారు. ఇప్పటికి 22వేల టన్నులు మార్కెటింగ్ జరిగింది.. లక్ష టన్నులకు పైగా మార్కెటింగ్ జరగాల్సి ఉందన్నారు. తోతాపూరి కేజీకి రూ.12 రైతులకు చెల్లించాలి. చివరి మామిడి కాయ వరకు రు.4 సబ్సిడీ కల్పిస్తాం. పరిశ్రమలు రూ.8 తప్పనిసరిగా ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గుజ్జు పరిశ్రమలు సకరించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మిర్చికి రూ.20వేలు వచ్చేదని జగన్ మోహన్ రెడ్డి అంటున్నాడు.. జగన్ మోహన్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు.. గత 10 సంవత్సరాలలో ఒక్కసారి 2022లో మాత్రమే రూ.20 వేలు వచ్చింది.. మిగిలిన 9 సంవత్సరాలు మిర్చికి రూ.14వేలు ధర వచ్చింది.. జగన్ నువ్వు ఒక్క సంవత్సరం ముఖ్యమంత్రివా... లేక 5 సంవత్సరాల ముఖ్యమంత్రివా అని ప్రశ్నించారు.

# మహిళలను కించపరిస్తే చర్యలు తప్పవు



విజయవాడ: మహిళలను కించపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. వైకాపా అధినేత జగన్.. కూటమి ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేయిస్తున్నారని, బురద జల్లేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.
వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత మరోసారి నిప్పులు చెరిగారు. శనివారం అమరావతిలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నంత వరకూ వైఎస్ జగన్ ఆటలు సాగవని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు ఎలాగైనా విఘాతం కలిగించాలని చూసే జగన్ కుట్రలు రాష్ట్రంలో సాగనివ్వబోమని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. దీనిని ఎవ్వరు విఘాతం కలిగించాలని చూసినా ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు. మహిళల్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయాలనుకుంటున్న జగన్‌కు సిగ్గనిపించట్లేదా? అంటూ ఆమె సందేహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో పోలీసులు తిరిగి ఎదురు రాళ్ల దాడి చేసి ఉంటే వైఎస్ జగన్ చుట్టూ ఎంత మంది మిగిలే వారో గుర్తుపెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత సూచించారు. కేజీ పొగాకు ధర కూడా తెలియకుండా రైతుల పరామర్శకు వెళ్లిన జగన్ మానసిక పరిస్థితి అర్థం చేసుకోవచ్చంటూ ఈ సందర్భంగా ఆమె వ్యంగ్యంగా పేర్కొన్నారు. పులివెందులకు మాత్రమే పరిమితమైన ఎమ్మెల్యేగా గుర్తుపెట్టుకోవాలంటూ వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆమె సూచించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలు, తల్లులు సంతోషంగా ఉండటాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ విపక్ష పార్టీ కడుపు మంట చూస్తే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. అమరావతి గురించి కొందరు వెధవలు చేసిన వ్యాఖ్యల్ని జగన్ సమర్థించటం సిగ్గుచేటు అంటు వ్యాఖ్యానించారు. సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు నిర్దోషి అంటూ సుప్రీంకోర్టు ఎక్కడా నిర్ధారించలేదని గుర్తు చేశారు. ఎలాంటి టీవీ డిబేట్లు నిర్వహించ కూడదని కొమ్మినేనికి సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మాత్రమే మంజూరు చేసిందని సోదాహరణగా మంత్రి వంగలపూడి అనిత వివరించారు. వైఎస్ జగన్, వైఎస్ భారతీతో క్షమాపణలు చెప్పించడానికి సమావేశం పెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత హితవు పలికారు. సాటి మహిళల్ని కించపరిస్తే ఆ అంశాన్ని సమర్థించుకోవడానికి వైసీపీ మహిళా నేతలు సమావేశం పెట్టుకోవడాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా కూడా మిగలని పరిస్థితిని వైఎస్ జగన్ తెచ్చుకుంటు-న్నాడని జోస్యం చెప్పారు. తల్లికి వందనం నిధులపై లోకేష్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ము ఒక్కరికి కూడా లేకపోయిందంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన బూటకపు దిశ యాప్‌కు పొంతనే లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అభివృద్ధిని అడ్డుకోవచ్చనే కుట్రతో జగన్ కిందా మీద పడుతున్నారని విమర్శించారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు కాబట్టే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నాడన్నారు. పోలీసులు మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? అని ప్రశ్నించారు. మాకు బీపీలు వచ్చినా, చేసిన అవమానాలకు కడుపు మండినా సంయమనం పాటిస్తున్నామని మంత్రి వంగలపూడి అనిత గుర్తు చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌ను జగన్ పే-టె-ంట్ తీసుకున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ తన నియోజకవర్గానికి వస్తే ఐదుగురు పిల్లల ఉన్న తల్లులకు తల్లికి వందనం పడిన వారిని చూపిస్తానని చెప్పారు. డీఎస్సీ నిలుపుదల చేయటానికి సుప్రీంకోర్టు వరకూ వెళ్లి కుట్రలు చేయలేదా? అంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు చోట్లు- భారీగా గంజాయి పట్టు-కున్నాం. జగన్ ఎప్పుడూ మహిళలను అడ్డం పెట్టుకునే రాజకీయాలు చేస్తారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మూడోసారి సిట్ విచారణకు ప్రభాకర్‌రావు



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు సిట్ ఎదుట మూడోసారి విచారణకు హాజరయ్యారు. అమెరికా నుంచి వచ్చిన తర్వాత ఇప్పటికే ఆయనను సిట్ బృందాలు రెండుసార్లు సుదీర్ఘంగా ప్రశ్నించాయి. ఇవాళ మూడో సారి విచారణకు పిలిచింది. మరో వైపు శుక్రవారం ప్రణీత్‌రావును విచారించిన సిట్ అధికారులు ఆయన నుంచి నమోదు చేసిన వాంగ్మూలం ద్వారా ప్రభాకర్‌రావును ప్రశ్నించనున్నారు. ప్రణీత్‌రావును కూడా ప్రభాకర్‌రావుతో కలిసి ప్రశ్నించే అవకాశం కనిపిస్తోంది. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారు..? హార్డ్ డిస్కులను ఎవరి ఆదేశాలతో ధ్వంసం చేయాల్సి వచ్చింది..? ఎంత మంది ఫోన్లు ట్యాపింగ్ చేశారు.. వారిలో అధికారులతో పాటు రాజకీయ నేతల ఫోన్లు కూడా ఉన్నాయా..? అనే కోణాల్లో వారిద్దరిని విచారించనున్నారు.

# ఉగ్రమూకలకు ఎదురొడ్డి ప్రాణార్పణం

శ్రీనగర్: జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో జరిగిన పహల్గాం ఉగ్రవాద దాడి ఉదంతంలో ఎదురొడ్డి నిలిచిన ధీరుడి ఆత్మకు శాంతి కలిగే సంఘటన ఇది. పహల్గాంలో ఉగ్రవాదుల చేతిలో చిక్కుకున్న పర్యాటకులను రక్షించే ప్రయత్నంలో స్థానికుడైన సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా మరణించిన సంగతి తెలిసిందే. అతని కుటుంబ సభ్యులను జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఇవాళ కలుసుకున్నారు. దివంగత హుస్సేన్ షా భార్య గుల్నాజ్ అఖ్తర్‌కు ప్రభుత్వ ఉద్యోగమిస్తూ దానికి సంబంధించిన అపాయింట్‌మెంట్ లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు భారత సర్కారుకు ధన్యవాదాలు తెలిపారు. కాశ్మీర్ లోని ఒక పేద కుటుంబంలో జన్మించి, ఇంటర్ చదివిన ఆదిల్.. అమర్‌నాథ్ యాత్ర సమయంలో పహల్గాంకు వచ్చే పర్యాటకుల కోసం పోనీ గైడ్‌గా పనిచేసేవాడు. యాత్రికుల్ని గుర్రంపై తీసుకెళ్లి వాళ్లకి అక్కడి ప్రదేశాలు చూపిస్తూ, వాటి గురించి వివరించేవాడు. ప్రతీ రోజులానే ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఉగ్రమూక పర్యాటకులపై కాల్పులు జరుపుతోంది. దీంతో ఆదిల్ ఎంతో ధైర్య సాహసాలతో ఉగ్రవాదుల నుండి తుపాకీని లాక్కొని పర్యాటకుల్ని రక్షించడానికి తన వంతు ప్రయత్నం చేశాడు. దీంతో ఉగ్రమూక ఆదిల్‌ని గన్‌తో కాల్చి పొట్టన బెట్టుకున్నారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గాంలో ఐదుగురు సభ్యుల ఉగ్రమూక, అక్కడి మైదానంలో విహరిస్తున్న పర్యాటకులపై కాల్పులు జరిపి 26 మందిని పొట్టనబెట్టు-కున్న సంగతి తెలిసిందే. ఈ మారణహోమానికి ఆదిల్ అహ్మద్ థోకర్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహించినట్టు- గుర్తించారు. ఇతడు పాకిస్తాన్ లో శిక్షణ తర్వాత భారతదేశానికి తిరిగి వచ్చి ఇతర ఉగ్రవాదులతో సమన్వయం చేసుకుని, పర్యాటకులపై దాడికి పాల్పడ్డట్టు- సమాచారం.

# జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడించింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు ద్వైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక
పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.

# కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది: పురపాలక శాఖ మంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ

**తిరుపతి, జూన్14**



: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ లోని పలు హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం రామాపురం డంపింగ్ యార్డ్ ను మున్సిపల్ శాఖ మంత్రి గ్రీన్ అండ్ బ్యూటిఫికెషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మున్సిపల్ అధికారులు తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన 85 లక్షల టన్నుల లెగసినీ, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలతో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులను ఈ ప్రభుత్వానికి వదిలేసి వెళ్లారు అని అన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు అని, గతంలోనే చంద్రబాబు నాయుడు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అమలు చేశారని, అలాగే 2014-19 సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందనీ, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అనేక కార్యక్రమాలు చేశామని, అనేక పరికరాలు కూడా మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందనీ, ఇప్పటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అక్టోబర్ రెండవ తేదీ మచిలీపట్నంలో ప్రకటించారనీ 365 రోజుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న 85 లక్షలు టన్నుల చెత్తను క్లియర్ చేస్తామని తెలిపారని అన్నారు. అందులో భాగంగా పలు సార్లు సమావేశాలు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని, అలాగే చెత్తను క్లియర్ చేయడానికి పలు కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 45 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడం జరిగిందని ఇంకనూ రాబోయే మూడు నెలలలో 35 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మన తిరుపతి జిల్లా తీసుకుంటే జిగ్మా అనే కంపెనీ ముందుకు వచ్చిందని వాళ్లు రోజుకు 900 టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారు. అయితే రోజుకు వారు 2700 టన్నులు క్లియర్ చేయాల్సి ఉందనీ, ఏవైతే మున్సిపాలిటీలలో రోజువారీగా క్లియర్ చేయవలసిన లెగసీకన్నా తక్కువ చేస్తున్నారో సమీక్షించినప్పుడు వాటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లాల పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా కు రావడం జరిగింది తెలిపారు. పవర్ కనెక్షన్ లేదని కంపెనీ వారి తెలుపుతున్నారని, జనరేటర్ మీద చేపడుతున్నారని సమస్యను క్లియర్ చేయాలని తెలుపగా జెసి గారిని ఫాలో అప్ చేయాలని ఆదేశించామని, నాలుగైదు రోజుల్లో పవర్ కనెక్షన్ ఇస్తామని ఎస్ఈ %ఖజూంజూఎమెశ్రీ% తెలిపారని అన్నారు. ఈ లెగసి క్లియరెన్స్ కార్యక్రమంలో కృషి చేస్తున్న అధికారులందరినీ మరియు కంపెనీ ప్రతినిధులను ప్రత్యేకంగా అందరిని అభినందిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలు కోరుకునేది ఏమంటే త్రాగడానికి స్వచ్ఛమైన నీరు, రోజువారిగా వచ్చే చెత్తను సాలిడ్ వేస్ట్ ను తొలగించడం, టాయిలెట్స్ నుంచి వచ్చే సీవరేజ్ వాటర్ ను క్లియర్ చేయడం, వర్షాలు వస్తే నీటిని బయటకు పోయేలా చేయడం, చక్కటి రోడ్లు, డ్రెయిన్లు కావాలని ప్రతి పౌరుడు కోరుకుంటారని అన్నారు. పార్కులు, సెంటర్ డివైడర్లు, మంచి స్కూల్లు, హాస్టళ్లు కావాలని ప్రజలు కోరుకుంటారు అన్నారు. సూపర్ సిక్స్ లో చెప్పిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తూ ఉన్నామని, లోటు బడ్జెట్ తో ఉన్నా కూడా అనేక హామీలను అమలు చేశామని, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పెద్ద ఎత్తున పెంచి లబ్ధిదారులకు అందిస్తున్నామని, నిన్న ఒక్కరోజే పదివేల కోట్ల రూపాయలను తల్లికి వందనం కార్యక్రమం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరినీ చదివించడానికి ఒక్కొకరికి 15 వేల రూపాయల వంతున నిధులు జమ చేయడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఎంత కష్టంలో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు అందించే కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. ఈ నెలలోనే మాట ఇచ్చిన ప్రకారం రైతులకు 20 వేల రూపాయలను అందించే కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ.6000 ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ 14000 రూపాయలు మూడు దఫాలుగా ఇచ్చే నేపథ్యంలో మొదటి దశ డబ్బును ఈ నెలలో ఇస్తున్నాం అని తెలిపారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరుగుతుందని అని తెలిపారు. అన్నా క్యాంటీన్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పట్టణాలలోని రెండు లక్షల 25 వేల మంది పేదల ఆకలి తీరుస్తున్నమని తెలిపారు. నాణ్యమైన భోజనం అయిదు రూపాయలకే రుచికరంగా అందిస్తున్నామని ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన గొప్ప కార్యక్రమం ఇది అని అన్నారు. రానున్న కాలంలో ఈ రాష్ట్రంలోని 240 అన్నా క్యాంటీన్లే కాకుండా మరిన్ని 70 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమం అమలుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మనిషికి స్వచ్ఛమైన నీరు అందించాలని, పలు రకాల జబ్బులు కలుషితమైన నీరు నుంచి వస్తాయని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని కొళాయి ద్వారా అందించే అభివృద్ధి స్కీం ఏషియన్ ఇన్వెస్ట్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం 5350 కోట్ల కార్యక్రమం 2019 సంవత్సరం 70 శాతం కేంద్రం, 30% రాష్ట్రం వాటా ఉంటుందని, గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన కేంద్ర నిధులు నిలిచిపోయాయని,

ప్రస్తుత ముఖ్యమంత్రి ద్వారా మళ్ళీ నిధుల విడుదలకు కేంద్రంతో మాట్లాడారని తెలిపారు. అలాగే స్వచ్ఛాంధ్రపై కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన కనీస సౌకర్యాల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ పనితీరుతో అన్ని కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, తిరుపతి జిల్లాలోని రామాపురం డంపింగ్ యార్డ్ ను పరిశీలించుటకు మునిసిపల్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ స్వయంగా పరిశీలించుటకు వచ్చారని మొన్ననే ఢిల్లీలో వేస్ట్ మేనేజ్మెంట్ పై పరిశీలించి అధికారులతో మాట్లాడి మన రాష్ట్రంలో వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ మరింత మెరుగ్గా చేపట్టేందుకు అవకాశాలపై పరిశీలిస్తున్నారని తెలిపారు. రామాపురం డంపింగ్ యార్డ్ నందు వేస్ట్ టు ఎనర్జీ తయారీ చెత్త నుండి సంపద సృష్టి జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ గోమతి తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

ఋఋఋఋఋఋఋఋఋ-

డి ఐ పి ఆర్ ఓ, తిరుపతి.



## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తాం:- సిఐటియు

**13.06.2025. నంద్యాల జిల్లా ఉదయం న్యూస్ ప్రతినిధి)**

రాష్ట్రవ్యాప్తంగా 13000 మందికి పైగా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని రాష్ట్ర మంత్రి నారాయణ గారికి సమ్మె నోటీస్ అందజేసిన సమస్యలను పరిష్కారానికి కృషి చేయడం లేదని ఈనెల 20 తర్వాత సమ్మెలోకి వెళితే ప్రజలు పడే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుండి సంజీవనగర్, శ్రీనివాస్ సెంటర్, కల్పనా సెంటర్ మీదుగా గాంధీ చౌక్ వరకు 250 మందికి పైగా కార్మికులు ర్యాలీలో పాల్గొని గాంధీ చౌక్ సెంటర్ లో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న, వీరితోపాటు యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారి,సీనియర్ నాయకులు కృష్ణయ్య,రామకృష్ణ, ఆదాము, మురళి, రాజశేఖర్, సతీష్, సిద్దయ్య బిబి లతోపాటు 250 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం యూనియన్ గౌరవాధ్యక్షులు కే మొహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారి లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారికి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని, ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని, పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వా హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేస్తామని, అప్పుడు ప్రజలకు నీరు కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపివేస్తామని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# క్యూలైన్లలో అష్ట కష్టాలు

## గంటల తరబడి నిరీక్షణ

## అధికారుల తీరుపై అరుపులు, కేకలు

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి జూన్ 14**



వారాంతపు రద్దీతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తజనసంద్రంగా మారింది. ముక్కంటీశుని దర్శనం కోసం రెండవ శనివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. సర్వదర్శనంతోపాటు రాహు కేతు పూజలకు సంబంధించిన క్యూలైన్లు ప్రత్యేక శీఘ్రదర్శన క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ఉక్కపోత కారణంగా భక్తులకు అవస్థలు తప్పడం లేదు అయితే అడ్డదారి దర్శనాలు నిలువరించడంలో ఉద్యోగులు విఫలమయ్యారు. క్రింది స్థాయి ఉద్యోగుల సహకారంతో దళారులు యదేచ్ఛగా భక్తులను అడ్డదారిలో తీసుకెళ్లి దర్శనాలు చేయించి జేబులు నింపుకుంటున్నారు. దీంతో సామాన్య భక్తులు కొంత మేర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఉన్నత అధికారులందరూ వీఐపీలు సిపార్సు దర్శనాలకు వచ్చే సేవల్లో తల మునకలయ్యారు. సామాన్య భక్తుల బాగోగులు పట్టించుకునే వాళ్ళు లేకపోవడంతో అవస్థలు తప్పలేదు.

## యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం

**మద్దికేర:ఉదయం న్యూస్:**



అంతర్జాతీయ యోగా మాసోత్సవం సందర్భంగా జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీ లక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా శనివారం మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో యోగ శిక్షణ శిబిరాన్ని యోగ ట్రైనర్ హెల్త్ ప్రొవైడర్ ఐశ్వర్యచే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ సంపూర్ణ కుటుంబానికి యోగాతోనే సాధ్యమని, ఒత్తిడి లేని జీవితం మరియు రోజువారి పనిలో యోగా ఒక భాగం కావాలని, మన దైనందిన జీవితంలో ప్రతిరోజు యోగా చేయడంతో,అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు,మధుమేహం వంటి వ్యాధులను జయించవచ్చని, మన జీవన శైలిలో మార్పులు తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ఫార్మసిస్ట్ జ్యోతిబాయ్,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అరుణ,మంజుల,వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా యువ నాయకుని పెళ్లిరోజు వేడుకలు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండల యువ నాయకుడు కానాల మల్లికార్జున్ రెడ్డి,కానాల మాధవి రెడ్డిల 17వ వివాహ మహోత్సవం రోజు సందర్భంగా మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం నందు పెళ్లిరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు శుభాకాంక్షలు తెలియజేసిన నేతలలో టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి,పూజా శివయ్య,మేకల సుధాకర్,రేకులకుంట శివయ్య యాదవ్ తదితరులు.



**ఉదయం న్యూస్ వనపర్తి** శ్రీరామ కోటి రాజు పంపినటువంటి భద్రాచల సీతారాముల తలంబ్రాలు మరియు కండువా వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ కి అందజేసిన శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భద్రాచల సీతారాముల కళ్యాణం మరియు వస్త్రములు మాకు అందించినందుకు పూరి సురేష్ శెట్టికి అభినందనలు తెలియజేస్తూ ఎంతో అదృష్టంగా భావిస్తున్నాము అని అన్నారు

## ఏపీ పాలిసెట్ కౌన్సెలింగ్-2025 షెడ్యూలు విడుదల


**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం )ఉదయం ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్‌లోని పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూలును ఏపీ సాంకేతిక విద్యాశాఖ వెల్లడించిందని మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వి సుబ్బారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జూన్ 20 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభంకానుంది. కౌన్సిలింగ్ కు సంబంధించిన ప్రాసెసింగ్ ఫీజును ఆన్లైన్ విధానంలో చెల్లించడానికి జూన్ 20 వ తేదీ నుండి జూన్ 27 వ తేదీ వరకు అవకాశం ఉంటుందన్నారు. ఈ ఫీజు %ూజ/దీజ% వారికి రు.700/-, %ూజ/ూ% వారికి రు.250/- గా నిర్ణయించబడింది. పాలిసెట్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు జూన్ 21 నుంచి జూన్ 28 వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేపట్టనున్నారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు ఫీజు చెల్లించిన రశీదు, పాలిసెట్ హాల్ టిక్కెట్, ర్యాంక్ కార్డు, పదో తరగతి ఉత్తీర్ణత ధృవపత్రం, బదిలీ ధ్రువపత్రం (%ు.జ%), 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, అర్హులైన వారికి ఈడబ్ల్యుఎస్ ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, ప్రత్యేక క్యాటగిరీ పత్రాలను సమర్పించాలి. ఆ తర్వాత జూన్ 25 నుంచి జూన్ 30 వరకు కోర్సులు, కళాశాలల ఎంపికకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. వెబ్‌ఆప్షన్లను మార్చుకునేందుకు గడువును జూలై 1 గా నిర్ణయించారు. ఇక జూలై 3న సీట్లను కేటాయించనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు సంబంధిత కళాశాలలో సెల్ఫ్ రిపోర్టింగ్ లేదా ఆన్‌లైన్ విధానం ద్వారా రిపోర్టు చేయాల్సి ఉంటుందని ప్రభుత్వ పాలిటెక్నిక్, మైదుకూరు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. సుబ్బారావు గారు తెలియజేశారు. తదుపరి వివరాల కొరకు పి. చంద్రశేఖర్- 9885619364, డాక్టర్ జి.హెన్రీ థామస్ -8985257287 లను సంప్రదించండి.

## బి.మఠంలో ఘనంగా నిర్వహించిన మాక్ డ్రిల్,యోగాంధ్ర కార్యక్రమం..

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని వీరబ్రహ్మేంద్ర టూరిజం పార్కు నందు ఉండే ధ్యాన మందిరంలో ఇన్చార్జి ఎంపిడిఓ మల్లికార్జున ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ పత్తి సురేష్ ఘనంగా మాక్ డ్రిల్,యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసమే కాకుండా,ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. పిల్లల్లో మెమరీ పెరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్,ఎంఈఓలు పుల్లయ్య,వెంకటేశ్వర్లు,హెచ్ఎం ప్రతాప్ రెడ్డి,సచివాలయ మరియు వెలుగు ఉద్యోగులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ ప్రైమరీ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**తాళాలు వేసిన దృశ్యం చూసి ఆశ్చర్యపోయిన ఎమ్మెల్యే**

**సంబంధిత వ్యక్తులను తక్షణమే సస్పెండ్ చేయాలంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు**

**మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్**

మైదుకూరు బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను శనివారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆకస్మిక తనిఖీ చేసి తలుపులకు తాళాలు వేసి ఉండటంతో ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ సంబంధిత సిబ్బంది డాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాల్సిన డాక్టర్లు ఇతర సిబ్బంది అందుబాటులో లేకపోగా కనీసం తలుపులు కూడా తీయకపోవడం దారుణమని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే చరవానిలో కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని సస్పెండ్ చేయాలంటూ ఆయన ఆదేశించారు అంతేకాకుండా హాస్పిటల్ లో పనిచేసే సిబ్బంది రక్త సేకరణ పరికరాలను హాస్పిటల్ బయట ఉంచిన ఆరోగ్య సిబ్బందిపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఎక్కడో ఉన్న హాస్పిటల్ ను ప్రజల సౌకర్యార్థం కోసం ఇక్కడికి తెచ్చి పెడితే సిబ్బంది లేకుండా డాక్టర్ లేకుండా హాస్పిటల్కు తాళాలు వేయడమేంటని శాసనసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఉద్యోగులు తమ విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ అసహనం వ్యక్తం చేశారు ఈ ఇష్యూ పైన కడప జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా ఫోన్లో చర్చించి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్కు విన్నవించగా ఎమ్మెల్యేకు కలెక్టర్ బదులిస్తూ సంబంధిత సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకుంటానని కలెక్టర్ చెప్పారు శాసనసభ్యులు వెంటా మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర సుబ్బారెడ్డి పుట్టా ప్రభాకర్ కటారి కృష్ణ దాసరి బాబు ఇతర నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి నందు బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ప్రారంభించిన...డాక్టర్ చంద్రప్ప.

ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి జూన్ 14



ప్రపంచ బ్లడ్ డొనేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ కార్యక్రమానికి బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప విచ్చేసి బ్లడ్ క్యాంప్ ను ప్రారంభించారు. ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేష్ క్యాంపులో 26 మందికి పైగా యువత రక్తదానం చేశారు. స్ట్రెంత్ జిమ్ క్లబ్ నిర్వాహకులు ఆధ్వర్యంలో వారి మిత్రబృందంతో రక్తదానం చేశారు ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దేహ దారుఢ్యంతో ఆరోగ్యంగా ఉంటూ సమాజ సేవలో ముందుండాలని ఈ రక్తదాన శిబిరం పాల్గొన్న యువత అందరిని అభినందిస్తూ వారిని శాలు వులతో సత్కరించి సర్టిఫికెట్ ప్రధానం చేశారు అలాగే ఏరియా హాస్పిటల్ వైద్య బృందాన్ని అభినందిస్తూ ఇలాంటి రక్తదాన శిబిరాలు మరెన్నో ఏర్పాటుచేసి పేదల ప్రాణాలను కాపాడడానికి కృషి చేయాలని ,రోగుల పట్ల ప్రేమ, దయాగుణంతో వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సిబ్బంది సుజాత,తాజీదా, జయ బాలాజీ, లక్ష్మణ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుమార మంగళం బిర్లా జన్మదిన వేడుకలు.

ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా




పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా 58వ జన్మదిన వేడుకలు స్థానిక గాంధీ రోడ్ లోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ (5) ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా౹౹ పి.సి.రాయులు అధ్యక్షతన అత్యంత ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ జి. భాను ప్రకాష్ రెడ్డి , తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా కేక్ కట్చేసి, అనంతరం 1000 మంది స్థానిక పేద ప్రజలకు ఈ సందర్భంగా అన్నదాన వితరణ చేయడం జరిగినది.ఈ సందర్భంగా కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ (రి) చైర్మన్ డా? పి.సి.రాయులు మాట్లాడుతూ పద్మ భూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లాజి 28 సంవత్సరాల వయసులోనే ఆదిత్య బిర్లా గ్రూప్ బాధ్యతల స్వీకరించి నేడు ప్రపంచవ్యాప్తంగా ఆదిత్య బిర్లా గ్రూపును విస్తరింపజేసి అనేక రంగాలలో దాదాపు ప్రత్యక్షం గా 2 లక్షల మంది ఉద్యోగులు వారి సంస్థల్లో పనిచేస్తున్నారని పరోక్షంగా లక్షలాది మంది ఉపాధి పనిచేస్తున్నారని అన్నారు. వారి పూర్వీకులు కూడా దేశ సేవ చేశారని, వారు , వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా ఆ దేవదేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని, తెలిపారు. 2025 సంవత్సరానికి గాను ది గ్లోబల్ లీడర్ షిప్ అవార్డు పొందారని తెలియజేసారు. అలాగే గత 20 సంవత్సరములుగా కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ (రి) ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తున్నామని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి అలాగే పేద మహిళలకు అన్ని రకాల వర్గాల వారికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని తెలియజేస్తూ, కోవిడ్ సమయంలో కూడా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు ద్వారా దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేశామని, తెలంగాణ గవర్నర్ గారి ద్వారా కూడా అవార్డులు కూడా పొందామని తెలియజేస్తూ ఈ ట్రస్టు ద్వారా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిటిడి బోర్డు మెంబర్ జి.భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ డా౹౹ పి.సి.రాయులు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని వారి సేవా కార్యక్రమాలను కొనియాడుతూ, పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా గారు వ్యాపార రంగంలో విస్తరించినప్పటికీ సేవా కార్యక్రమాలు కూడా చేస్తుండడం గొప్ప విషయమని వారి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మరొక ముఖ్య అతిధి తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా ప్రపంచవ్యాప్తంగా ఆదిత్య బిర్లా గ్రూపును విస్తరింపజేసి లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం గొప్ప విషయమని తెలియజేస్తూ వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, డా? పి.సి.రాయులు నిరంతర సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు, ట్రస్టు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి- ప్రాణదాతలు కండి

## పిడుగురాళ్ల పీహెచ్సీలో రక్తదాన శిబిరం

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూన్ 14




: రక్తం ఇవ్వండి– ఆశను పంచండి, కలిసి మనం ప్రాణాలు కాపాడుదాం!! అనే నినాదంతో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో శనివారం పిడుగురాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. నరసరావుపేట ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 35 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్ .సి డాక్టర్స్ ప్రభావతి, రమాదేవి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది, ఐసిటిసి సిబ్బంది, ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఎల్ .డబ్ల్యు .ఎస్. లింక్ వర్కర్స్ దీన కుమారి, సాగర్,చిన్ని, ధనలక్ష్మి పాల్గొన్నారు.

# దుర్గం వారి నిక్కా వేడుకల్లో రెడ్యం సోదరులు.


మైదుకూరు (బ్రహ్మంగారిమఠం ) ఉదయం ప్రతినిధి



ఖాజీపేట మండలం, పత్తూరు పంచాయతీ, దాయంఖాన్ పల్లెకు చెందిన ఏ. ఆర్ టొబాకో కంపెనీ ప్రొప్రైటర్ దుర్గం అబ్దుల్ రసూల్ ఏకైక పుత్రిక నూర్ – ఏ – అయిన్ , మానిక్ భాష ల నిక్కా వేడుకలు కడప నగరంలోని డా!! వై.యస్. ఆర్ ఆడిటోరియం లో జరిగింది.పై నిక్కా వేడుకల్లో వైఎస్ఆర్సిపి నేత ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి నేత కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులు కలకాలం చూడముచ్చటైన జంటగా ఉండాలని అల్లా ను ప్రార్థించినట్లు రెడ్యం సోదరులు తెలిపారు.

# తెలుగుదేశం పాలనలో..ఎమ్మెల్యే పుట్టా ఆధ్వర్యంలో..“శెట్టివారి పల్లె” ప్రగతి...

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి




మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మన గౌరవ మైదుకూరు శాసనసభ్యులు, మైదుకూరు అభివృద్ధి ప్రధాత శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి సహాయంతో గడిచిన ఒక సంవత్సర కాలం లో మన అడుగు శెట్టి వారి పల్లె గ్రామం లో జరిగిన అభివృద్ధి పనులు ఇలా ఉన్నాయని గ్రామస్తులు తెలిపారుగత ప్రభుత్వ హయాంలోని చౌకదుకాణం లో జరిగిన అవకతవకల్ని సరిచేసి లాభాపేక్ష లేకుండా కచ్చితత్వంతో సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు

గత ప్రభుత్వంలో హయాంలో మూతపడ్డ ఆసుపత్రి నీ మన ప్రభుత్వంలో మళ్లీ తెరవడం జరిగిందన్నారు

కేశలింగాయపల్లి నుండి మన ఊరికి రోడ్ వెంబడి లైట్స్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు

కేశలింగాయపల్లి నుంచి మన ఊరికి రోడ్ కి ఇరువైపులా ఉన్న చెత్తను క్లీన్ చేసి రోడ్ ని విశాలంగా తయారు చేయడం వల్ల బాగున్నాయన్నారు

మన ఊరిలోని ప్రతి స్తంభానికి వీధి లైట్స్ ని ఏర్పాటు చేయడం, పాడుపడ్డ వాటిని ఎప్పటికప్పుడు మరమ్మత్తు చేయించడం సంతోషంగా ఉందన్నారు

గతంలో ఎప్పుడు లేని విధంగా మన చెరువుని రెండు సార్లు తెలుగుగంగ జలాలతో నింపి అలుగు పారెట్లు చేసి తాగు మరియు సాగు నీటికి ఇబ్బంది లేకుండా చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు

మన ఊరికి అవసరం అయిన కొత్త విద్యుత్ స్తంభాలు నాటించి వాటికి కరెంటు తీగలని ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు

కేశలింగాయపల్లి నుండి మన ఊరిగుండా వెల్లు రహదారి అభివృద్ధికి 1.17 కోట్లకి టెండర్ కి పిలవడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే చెప్పారన్నారు.చెరువు కట్టకిసంబంధించి జంగల్ క్లియరెన్స్ చేయించి, దారిని బాగు చేయడం.

మన ఊరి చెరువు అభివృద్ధికి 2.2 కోట్ల రూపాయలు మంజూరి చేయించడం ఎమ్మెల్యే వల్లే జరిగిందన్నారు

దూప దీప నైవేద్యం పథకం కింద మన ఊరి దేవాలయాలని చేర్చ డన్నారు

రెవిన్యూ సిబ్బందితో మన ఊరిలో రెండు సార్లు సదస్సులని ఏర్పాటు చేసి, పెండింగ్ సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు

తాగునీటి కి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చెయ్యటం చేశారు అన్నారు

ఇంటింటికీ త్రాగు నీరు పథకంలో భాగంగా మన ఊరుకి కూడా ఈ సదుపాయం రాబోతుండడం, దానికి 99.70 కోట్ల రూపాయలని మంజూరి చేయించడం ఎమ్మెల్యే తోనే సాధ్యమైందన్నారు

దళితవాడలోని వీధులలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన ఏర్పాట్లు చేయడం సాధ్యమైందన్నారు

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నిధుల్ని సంబంధించిన వాళ్ళకి ఇప్పించటం జరిగిందన్నారు

మొట్టమొదటగా తిరుమలనాథ స్వామిని ఈ సంవత్సరం గ్రామోత్సవం లో భాగంగా దళితవాడలో ఊరేగించడం. మన ఊరిలో అవసరం అయిన %జజ% రోడ్స్, %దీ% రోడ్స్, డ్రయినేజి, నీటి సౌకర్యం కోసం దాదాపు 4-5 కోట్ల రూపాయలని మంజూరి చేయడం పుట్టా తోనే సాధ్యమైందని గ్రామస్తులు తెలిపారు

భవిష్యత్తుని ద్రుష్టిలో ఉంచుకొని, నీటి సమస్య లేకుండా చేయడం కోసం కొత్త బోర్ మరియు దానికి సంబంధించిన పైప్ లైన్ మంజూరి చేయించడం.

మన ఊరి ప్రాథమిక పాఠశాలని నమూనా పాఠశాల (మోడల్ స్కూల్) గా పేర్కొనడం శుభపరిణామం అన్నారుమన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మొదటి ఏడాది లో ఎన్నో ప్రజా కార్యక్రమాలు, కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయని వీటి వెనకాల మన ఎమ్మెల్యే కష్టం దాగి ఉంది..,వచ్చే 4 సంవత్సరాలలో శెట్టివారిపల్లి అంటే ఒక ప్రత్యేక మైన గ్రామంగా చూద్దాం.. మన ఎమ్మెల్యే గారి ఆధ్వర్యం లో అభివృద్ధిని స్వాగతిద్దాం శెట్టి పల్లె గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు.

# బీసీలలో ఐక్యత లోపించింది పార్టీలకు

**అతీతంగా ఏకం కావాలి టీపీసీసీ చీఫ్.!**

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



బీసీలలో ఐక్యత లోపించిందని బీసీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలకు అతీతంగా బీసీలు ఏకం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నాంపల్లిలో జరిగిన ఓబీసీ పోరుబాట పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. కేంద్రం తీసుకున్న కుల గణన నిర్ణయం. కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంగా అభివర్ణించారు.

కుల గణనతో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశంలోని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోగలిగారన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనల్లో నుంచి పుట్టిందే కుల సర్వే అన్నారు. చాలా వరకు బీసీలను ఓటు సాధనాలుగానే చూశారని.. మా వాటా మాకు కావాలి అనే స్థాయికి బీసీలు ఎదిగారు. సమాజంలో ఎవరి వాట వారికే సిద్ధాంతానికి కట్టుబడి పారదర్శకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల సర్వే నిర్వహించిందన్నారు. కుల సర్వేను వ్యతిరేకించిన కేంద్రంలోని బీజేపీ సైతం జనగణనతో పాటు కుల గణన చేపడతామని ప్రకటించింది. ఖర్గే,రాహుల్ గాంధీ సమక్షంలో కుల సర్వే పై దేశ వ్యాప్తంగా చేపడుతామన్నారు.

# జిల్లాలోని ప్రజలకు సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని

**నూతనంగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కే. హైమావతి తెలిపారు.**

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



శనివారం ఐడిఓసి లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఉదయం కలెక్టరేట్ కు రాగా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, అబ్దుల్ హమీద్ లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ లో వేద పండితుల ఆశీర్వచనం తీసుకొని జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలే తన ప్రాధాన్యత కార్యక్రమాలని వాటిని జిల్లా ప్రజలకు సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల జిల్లా అధికారులను పరిచయం చేసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లా ప్రజలకు అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు.తదనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలవగా బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి నూతన జిల్లా కలెక్టర్ హైమావతికి పులబోకే అందించారు.

# బ్రహ్మంగారి సన్నిధిలో తెదేపా యువ నేతలు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



తన పెళ్లిరోజు సందర్భంగా కాలజ్ఞాని శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి దర్శించుకున్న మండల తెదేపా నాయకుడు లికానాలమల్లికార్జున రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం పూర్వపు మఠాధిపతి జేష్ట కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామిని రెండవ కుమారుడు వీరభద్రయ్య స్వామిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆయన ను శాలువా తో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన వెంట నాగయ్య యాదవ్, పుట్టాల శివ తదితరులు ఉన్నారు.

# బద్వేలులో జరిగిన యోగాంధ్రలో పాల్గొన్న అధికారులు సిబ్బంది

బద్వేలు ఉదయం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్త యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా బద్వేల్ లో ఎస్బివిఆర్ కాలేజ్ గ్రౌండ్ లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిన ఆర్డిఓ చంద్రమోహన్.ఈ కార్యక్రమానికి మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఫారెస్ట్ అధికారులు తో పాటు కాలేజ్ విద్యార్థి విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆర్డిఓ చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రజలందరూ సామాజిక బాధ్యతగా ,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని దానికి యోగ ఒకటే సరైన మార్గమని ఈనెల 21న జరుగు యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కొంతమంది బద్వేల్ స్థానిక క్రీడా యువకులు ఆర్డిఓ గారిని మరియు కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిసి సార్ మాకు బద్వేల్ లో ఒక మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో ఉన్న ఆర్డీవో కచ్చితంగా మినీ స్టేడీ ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు. ఇప్పుడు మీరు వచ్చారు మీరైనా ఒకమినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించి ఆర్డిఓ తప్పకుండా పై అధికారులతో మాట్లాడి తప్పకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు.

ఉదయం న్యూస్



# ప్రయివేట్ స్కూల్స్ మరియు కళాశాలల సమస్యలపై సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రావు తోనూ...

**గ్రీన్ టాక్స్ తొలగింపుపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభినందనలు తెలిపిన ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసి కన్వీనర్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి, కో కన్వీనర్ మోహన్ రావు మరియు స్కూల్ అసోసియేషన్ ప్రతినిధులు...**

బద్వేలు ఉదయం ప్రతినిధి



ప్రయివేట్ స్కూల్స్ కళాశాలల సమస్యలపై సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రావుతో ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసీ కన్వీనర్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి, కో కన్వీనర్ మోహన్ రావు, ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్ స్కూల్స్ ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో 2025-2026 విద్యాసంవత్సరంనకు విద్యాహక్కు చట్ట పరంగా పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కు ప్రభుత్వం ఫీజు ఫికెసెషన్ పై చర్చించారు. పలు అంశాలపై చర్చించారు. మినిమమ్ ఫీజు రూ 25 వేలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రీన్ టాక్స్ తొలగింపుపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి అభినందనలు తెలిపిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ విద్యా బస్సులపై గ్రీన్ టాక్స్ తగ్గింపు నిర్ణయంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జేఏసీ%-% డెమోక్రటిక్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసిన అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రికి పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. కరోనా కాలంలో రెండు సంవత్సరాల పాటు స్కూల్స్ మూతబడిన నేపథ్యంలో వాడుకలో లేనైనప్పటికీ విద్యా బస్సులకు పన్నులు, బీమా ఖర్చులు చెల్లించాల్సి వచ్చిందని లేఖలో పేర్కొన్నారు. (విద్యా బస్సులు) రోజుకు కేవలం 50-60 కిలోమీటర్లకే పరిమితమవుతాయని, సంవత్సరం పొడవునా 220 రోజులు మాత్రమే నడుస్తాయని, గరిష్ఠంగా 15 ఏళ్లలో 2 లక్షల కిలోమీటర్లకే వాడుక ఉంటుందని వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో చేపట్టిన విధానాల మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా వాహనాల జీవితకాలాన్ని రెండు సంవత్సరాలు పొడిగించాలని మంత్రి గారిని కోరుతూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల అసోసియేషన్ జేఏసీ కన్వీనర్ మదన్మోహన్ రెడ్డి, కో కన్వీనర్ మోహన్ రావు, తులసి ప్రసాద్ లతో పాటు ఎంవి శ్రీనివాస రావు,సురేష్,మల్లెల శ్రీనివాస రావు, బ్రహ్మాచారి, సుందరం, మల్లికార్జున రెడ్డి,కిషోర్ కుమార్,డా పి ఆర్ రాజు, ఎస్ .శ్రీనివాస రావు,సి హెచ్ శ్రీనివాస రావు,తులసి విష్ణు ప్రసాద్,మనోహర్ రావు,అన్వర్ బాషా,దీపక్ కుమార్,శ్రీకాంత్,సందీప్ చిత్ర,సుమన్ త్యాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.డీ./డీఐ పిఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన పద్మజ !

బద్వేలు ఉదయం ప్రతినిధి



వైయస్సార్ కడప జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సహాయ సంచాలకులు (ఏ.డి.)గా పద్మజ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ పద్మజ మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా లో సహాయ సంచాలకులు (ఏ.డి.)గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదలీపై కడప జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో ఏ.డీ.గా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ సందర్భంగా ఏ.ఈ.ఐ.ఈ శ్రీనివాస రావు, డివిజనల్ పిఆర్వో సునీల్ సాగర్, పిఆర్వో రవికుమార్,ఏవీఎస్ నాగయ్య, రికార్డ్ అసిస్టెంట్ ఈశ్వరయ్య, ఇతర సిబ్బంది ఏడికి అభినందనలు తెలియజేశారు.

# డీఐ పిఆర్వో/ఏ.డి కు ఆత్మీయ వీడ్కోలు, సన్మానం

**బదిలీపై వెళ్తున్న డివిజనల్ పిఆర్వో, సీనియర్ అసిస్టెంట్ లకు వీడ్కోలు**

బద్వేలు ఉదయం ప్రతినిధి



శ్రీ సత్యసాయి జిల్లా డీఐపిఆర్వోగా బదిలీపై పుట్టపర్తికి వెళుతున్న.. వైఎస్ఆర్ కడప జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ డీఐపిఆర్వో పి. వేణుగోపాల్ రెడ్డిని ఆ శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కడప కాలెక్టరేట్ ప్రాంగణంలోని సమాచార పౌరసబంధాల శాఖ కార్యాలయంలో.. డీఐపిఆర్వోగా పనిచేసి సత్యసాయి జిల్లాకు బదిలీపై పి. వేణుగోపాల్ రెడ్డికి, డివిజనల్ పిఆర్వో మస్తాన్ సాహెబ్ లకు, అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ జయశాంత శరీఫా లకు ఆ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా ఆత్మీయ వీడుకోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు.

ఈ సందర్భంగా.. పలువురు అధికారులు, సిబ్బంది వారి మనోభావాలను వ్యక్తం చేస్తూ బదిలీ అయిన వారితో వారికి విధి నిర్వహణలో వారితో అనుభవాలు, అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఎలాంటి విమర్శలు, వివాదాలకు తావు లేకుండా.. శాఖాధిపతిగా డీఐ పిఆర్వో వేణుగోపాల్ రెడ్డి చేసిన సేవలు, డివిజనల్ పిఆర్వోగా మస్తాన్ సాహెబ్, సీనియర్ అసిస్టెంట్ జయశాంత శరీఫా లు విధుల్లో చేసిన సేవలను కొనియాడారు. బదిలీపై వెళుతున్న ప్రాంతాల్లో విధుల్లో అత్యున్నత సేవలను అందించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా డీఐపిఆర్వో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కడప కార్యాలయంలో విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. మీ అందరి సహకారం, సమన్వయంతో ఇంతకాలం.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన అధికార విధులను నిర్వర్తించగలిగానన్నారు. ప్రతి అధికారికి బదిలీ అనేది సర్వ సాధారణమే అయినా.. ఇన్ని సంవత్సరాల పాటు ఈ కార్యాలయంలో అందరితో కలిసి పనిచేసిన అనుభవం ఒక కుటుంబ వాతావరణాన్ని తలపించిందన్నారు. ఈ ప్రాంత వాతావరణం, ఇక్కడి మీడియా మిత్రుల అభిమానం, అధికారులు సిబ్బంది సమన్వయ సహకారం.. తనకు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. ఈ సందర్భంగా డీఈఐఈ శ్రీనివాసరావు, డివిజనల్ పిఆర్వో సునీల్ సాగర్, పిఆర్వో రవికుమార్, ఏవీఎస్ నాగయ్య, రికార్డ్ అసిస్టెంట్ ఈశ్వరయ్య,ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, టైపిస్టులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ విప్:ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## ఇంట్లో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి ఆత్మహత్య

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్






ఎమ్మెల్యే ఇంట్లో పనిచేసే గంధమల్ల రవి అనే వ్యక్తి ఐలయ్య ఇంట్లోని 3వ అంతస్తులో ఉరివేసుకొని ఆత్మహత్య,గత కొంతకాలంగా గంధమల్ల రవి భార్యకు ఎమ్మెల్యేకు అక్రమ సంబంధం ఉందని ఆరోపణలు

ఈ విషయమై వారం రోజుల క్రితం ఐలయ్య ఇంట్లో గొడవ జరిగినట్లు సమాచారం.

దీంతో మనస్తాపం చెందిన గంధమల్ల రవి శుక్రవారం రాత్రి ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.

ఈ విషయాన్ని బైటికి పొక్కకుండా విశ్వప్రయత్నాలు చేస్తున్న ఎమ్మెల్యే ఐలయ్య.

# హైదరాబాద్ పబ్లలో గంజాయి హల్ చల్: నలుగురు అరెస్ట్..?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



గచ్చిబౌలి మాదాపూర్లోని పబ్లపై ఎస్వోటీ పోలీసులు తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్లబ్ రఫ్,ఫ్రూట్ హౌస్ పబ్లలో గంజాయి మత్తులో ఉన్న నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడంమే లక్ష్యంగా పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు.

# సచ్ఛన్నంగా రక్తదానం చేయండి: దేశాయ్ నెట్వర్క్ అధినేత, టిడిపి నాయకులు గురురాజ్ దేశాయ్

**స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న యువత**

నందవరం(ఉదయం న్యూస్ )



మండలం గ్రామ పంచాయతీ ఆవరణంలో శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా బివి జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దేశాయ్ నెట్వర్క్ యూత్ వారి మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేశాయా నెట్వర్క్ అధినేత టిడిపి నాయకులు గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా,అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మిన్న, రక్తదానం. మహాదానం అంటూ ఎన్ని ప్రచారాలు చేసినా, స్పందన మాత్రం కొందరిలోనే కనిపిస్తోంది. రక్తదానం చేయాలని ఉన్నా కొన్ని అపోహలు, మనకెందుకులే అన్న భావనతో చాలా మంది రక్తదానం చేసేందుకు ఇష్ట పడడంలేదు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండగా, ప్రస్తుతం సేకరిస్తున్న రక్తం ఆపదలో ఉన్నవారికి సరిపోవడంలేదు. విపత్కర పరిస్థితుల్లో మేమున్నామంటూ కొంతమంది రక్తదాతలు ముందుకొచ్చి దానం చేయడంతోపాటు అడపాదడపా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాల్లో పాల్గొంటూ అపాయంలో ఉన్నవారిని ఆదుకుంటున్నారు. ఇటువంటి సమయంలో స్వచ్ఛంద సంస్థలు, యువకులు చొరవచూపి రక్తదానానికి ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. 18-60 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతమైన వ్యక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం చేయడానికి ముందు దాతలు తమ రక్తాన్ని తెలుసుకోవడం,సమీప రక్త బ్యాంక్‌లో నమోదు చేసుకోవడం ముఖ్యం. ఈ రోజు రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు, పళ్ళు జ్యూస్ అందజేస్తున్నారు, ఇది దాతలను మరింత ప్రోత్సహిస్తున్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 సమాజంలో రక్తదానం యొక్క ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేస్తోంది."రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి" అనే థీమ్‌తో, ఈ రోజు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి,ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిస్తోంది. రక్తదానం ఒక చిన్న చర్య కాదు. ఇది సమాజంలో సమరస్యాన్ని,జీవన ఆశను నింపే గొప్ప దానం. ఇటువంటి సమయంలో స్వచ్ఛంద సంస్థలు, యువకులు చొరవచూపి రక్తదానానికి ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో మల్లెల ఆల్ఫ్రెండ్ రాజ్ , మండల క్లస్టర్ ఇంచార్జ్ కాసిం వలి, రైస్ మిల్ నారాయణరెడ్డి, శివ ,కాసిం, విశ్వనాథ్,సత్తిరెడ్డి,వీరేష్,పార్టీ నాయకులు కార్యకర్తలు దేశాయ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# బలవంతంగా అప్పు వసూలు చేస్తే ఐదేళ్లు జైలు శిక్ష



శాసనభలో బిల్లు ప్రవేశపెట్టిన తమిళనాడు ప్రభుత్వం, ఆమోదించిన గవర్నర్ ప్రజల వద్ద కొన్ని రుణసంస్థలు బలవంతంగా రుణాలు వసూలు చేస్తున్నాయని, రుణేతర ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నాయని ఇలాంటి సంఘటనలు ఆపడానికే ఈ బిల్లు ప్రవేశపెట్టామని తెలిపిన తమిళనాడు ప్రభుత్వం ఇకపై ప్రజల వద్ద బలవంతంగా రుణాలు వసూలు చేసినా, రుణేతర ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసినా ఐదేళ్ల జైలు శిక్ష తప్పదని హెచ్చరించిన తమిళనాడు ప్రభుత్వం రుణసంస్థల ఒత్తిడితో ఎవరైనా బలవన్మరణానికి పాల్పడితే, ఆ సంస్థ నిర్వాహకులకు బెయిల్ రాకుండా జైలు శిక్ష అమలు చేసే విధంగా ఈ బిల్లును రూపొందించామని పేర్కొన్న స్టాలిన్ ప్రభుత్వం



# పరిధిలోని అన్ని పాఠశాల బస్సులకు సంబంధించి ఫిట్‌నెస్ తనిఖీలు సమగ్రంగా నిర్వహించాలి:

ఉదయం న్యూస్ వనపర్తి

వనపర్తి జిల్లా రోడ్డు రవాణా అధికారి మానస ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . నాయకులు మాట్లాడుతూ: వాహనాలలో ఉండాల్సిన భద్రతా పరికరాలు %-% ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, విండో గిల్లులు వంటి వాటి లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని కోరారు. బస్సులను నడుపుతున్న డ్రైవర్లు మరియు సహాయకులు సంబంధిత అర్హతలు కలిగి ఉన్నారా అనే అంశాన్ని కచ్చితంగా పరిశీలించాలి మరియు

తెలంగాణ ట్రాన్స్పోర్ట్

డిపార్ట్‌మెంట్ నిబంధనలను అమలు చేసేలా కృషి చేయాలి అని మనవి చేశారు .డ్రైవింగ్ అనుభవం,వయస్సు,డ్రైవర్‌కు పోలీస్ వెరిఫికేషన్ మరియు మానసిక ఆరోగ్య ధృవీకరణ మరియు ఇతర అంశాలను పాఠశాల యాజమాన్యాలు అన్ని నిబంధనలు పాటిస్తున్నాయా అనే విషయంపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలి అని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (%RTA%) మెంబర్ జాంగిర్ గారు %NSUI% నాయకులు శ్రీకాంత్, గంధం కుమార సంగక్కర, ఎంజి నబీల్, అనీల్, శివ పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇళ్లలో చేతివాటం. చోటా (చోరా) నాయకులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి... బీదవారికి మొండిచేయేయి చూయిస్తారా?

## ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించిన అఖిలపక్ష ఐక్యవేదిక.



ఉదయం న్యూస్ వనపర్తి.

గత మూడు రోజులుగా అట్టహాసంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వ్యవహారం పరిశీలించిన ఐక్యవేదిక. ఈరోజు మున్సిపాలిటీ దగ్గరికి వెళ్లి అక్కడ వార్డ్ వైస్ గా ఉన్న లిస్టులను పరిశీలించి చూడగా లబ్ధిదారుల కంటే ఎక్కువగా... కొందరి మాజీ ప్రజా ప్రతినిధులు, అలాగే రాబోవు ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థులమని చెప్పుకుంటున్న వారూ వారి కుటుంబాల పేరు మీద వచ్చినట్టుగా తేలింది. కొందరి నాయకుల భార్యలకు, వారి తల్లి పేరు మీద, కొందరి కుమార్తెల పేరుమీద వచ్చినట్లుగా గుర్తించిన ఐక్యవేదిక .... నిరుపేదలకు ఇవ్వకుండా తెల్ల బట్టలు వేసుకుని వనపర్తిని ఏలుతున్న కొందరు ప్రజా ప్రతినిధుల కుటుంబాలకు ఇల్లు కేటాయించడం ప్రతి ఒక్కరూ ఖండించదగ్గ విషయమే. ఒక మాజీ చైర్మెన్ వార్డులో కోటీశ్వరునికి ఇల్లు వచ్చిన విషయం చూస్తే అందరూ ముక్కున వేలు వేసుకుంటారు. ఎమ్మెల్యే పైరవీ దారులకు పైసలు ఇవ్వద్దని చెప్తున్నారు స్వాగతిస్తున్నాం కానీ, ఇక్కడ పైరవిదారులే ఇల్లు రాసుకున్నారు అని తెలుస్తుంది. అలాగే పలు వార్డుల్లో ఇంకా గుడిసెలో ఉన్న ఇల్లు లేని, లబ్ధి పొందని పేదవారు

, కార్మిక కర్షకులు చాలామంది ఉన్నారు వారికి ఈ ఇందిరమ్మ ఇల్లు కేటాయించండి. కనుక కలెక్టర్ వెంటనే

స్పందించి వారిని గుర్తించి వెంటనే వారిని ఆ లిస్టు నుండి తొలగించ వలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. ఈ అవినీతికి ఆజ్యం పోసింది ఎవరో తెలుసుకొని వారిని కూడా శిక్షించాలని కోరుతున్నాం లేనియెడల త్వరలో కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేయడానికి అన్ని పార్టీలను సమయత్తం చేస్తామని ఐక్యవేదిక హెచ్చరిస్తుంది. ప్రభుత్వం ప్రకటించిన ఈ ఎంపిక లో ఉన్న వారికి ఓటు వేయాలా లేదా ప్రజలు నిర్ణయించుకోవాలి.

# భూభారతితో భూసమస్యలకు మన ప్రజా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తుంది.

ఉదయం న్యూస్ వనపర్తి



రైతుల కోసం రైతుల మధ్య కి వచ్చిన ఎంపీ డాక్టర్ మల్లు రవి. దేశానికి ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చిన విధంగానే వచ్చే ఆగస్టు 15 నాటికి ధరణి నుంచి విముక్తి కల్పిస్తాం..టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎంపీ మల్లు రవి నేడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నాగర్ కర్నూల్ నియోజకవర్గం తాడూర్ మండలం గుట్టలపల్లి గ్రామంలో భూభారతి అవగాహన సదస్సు సమావేశంలో ముఖ్యఅతిథిగా లినాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి పాల్గొనడం జరిగింది. ముందుగా ఎంపీ మల్లు రవి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కుకొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ విలేజ్ లో అధికారులే మీ గ్రామానికే వచ్చి సర్వే చేస్తారు. ఇక మీదట ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రైతులు తిరగనవసరంలేదు. ప్రతి రైతు భూమికి ఒక భూధార్ నెంబర్ ఇస్తాం. ఇక ప్రభుత్వ రెవెన్యూ అధికారులు రైతులకు అండగా వారి భూములకు కాపలాదారుడుగా ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా భూమి లేకున్నా ఉన్నట్లుగా చిత్రీకరించారు ఆ నాటి ప్రభుత్వం నేతలు. రైతుబంధు కోసం పెద్దల సహకారంతో అక్రమాలు చేశారు. ఆనాడు ఇందిరమ్మ పేరుతో పేదలకు ఇచ్చిన భూములను ధరణితో అక్రమంగా తారు మారు చేశారు. ఈ చట్టం పేదల చుట్టం మాదిరిగా పని చేస్తుంది. రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో కూడా మార్పులు తీసుకువస్తున్నాం. స్లాట్ బుకింగ్ పెట్టి పారదర్శకంగా రిజిస్ట్రేషన్ ప్రకియ చేస్తున్నాం. రాష్ట్ర ప్రజలకు గత ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ఇస్తూనే కొత్త పథకాలు అందిస్తున్నాం. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ,జిల్లా అదనపు కలెక్టర్ , %=ఖూ% ,తాడూర్ మండల రెవిన్యూ అధికారులు, గ్రామ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వలబ్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం



# యోగ సాధనతో శారీరకంగా మరింత శక్తివంతం...

**పరిశ్రమల్లో "వర్క్ బిఫోర్ యోగ" అమలు చేయండి...**

**యోగ సాధన ప్రయోజనాలను అందరికీ తెలియజేద్దాం...**

**మహిళా పారిశ్రామికవేత్తల యోగ సాధన అభినందనీయం..**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ: పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు యోగ సాధన ద్వారా శారీరకంగా మరింత శక్తి లభిస్తుందని పరిశ్రమలలో పనికి ముందు కొంత సమయం యోగాసనాలకు కేటాయించేలా పారిశ్రామికవేత్తలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా శుక్రవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో మహిళా పరిశ్రమికవేత్తలతో కలిసి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ యోగాసనాలలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరించడం మన దేశానికి గర్వకారణమన్నారు. యోగా సాధన ద్వారా శరీరానికి మరింత శక్తి చేకూరుతుందన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా గత 24 రోజులుగా వివిధ వర్గాల వారిని భాగస్వాములను చేసి వారి ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ మండలాలు పట్టణాలలో శిక్షకులతో యోగాసనాలను సాధన చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు ప్రతి రోజు కనీస సమయాన్ని యోగ సాధనకు కేటాయించేలా పారిశ్రామికవేత్తలు చర్యలు తీసుకుని, యోగాను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలన్నారు. రుగ్మతల నుంచి రక్షణ పొందేందుకు యోగాసనాలను ఆచరించడం ఉత్తమ మార్గంగా కార్మికులు ఎంచుకోవాల్సిన అవసరముందన్నారు. మనసును లగ్నం చేసి యోగా శిక్షకుల సూచన మేరకు ఆసనాలను ఆచరించడం ద్వారా మనసును, శరీరాన్ని ఆధీనంలో ఉంచుకొని దృఢత్వం పొందేందుకు కార్మిక సోదరసోదరీమణులు కృషిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ దిన చర్యలలో యోగా సాధన భాగంగా చేసుకోవాలన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో మానసిక ఒత్తిడితో పాటు శరీరక శ్రమ ఆధికమై అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. రోజువారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని.. ఇది పరిశోధనల్లో తేలిందని యోగా సాధన శరీరానికి నూతన శక్తిని ఇస్తుందన్నారు. రుగ్మతుల నుండి రక్షణ పొంది ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల సాధనే ప్రధానమన్నారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. జూన్ 21 నాటికి ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పించేందుకు జిల్లా యంత్రాంగం 5 వేల మంది శిక్షకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరాల్లో వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే వేదికలు సిద్ధంచేసినట్లు వివరించారు. నిత్యం శారీరక శ్రమతో సతమతమయ్యే కార్మికులకు యోగాసనాలు దివ్య ఔషధం వంటివని, ఆసనాలను ఆచరించి నూతనోత్సాహం పొందడం ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రన్యూర్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎలిప్) కార్యదర్శి కె. కనకదుర్గా, ఫెడరేషన్ అఫ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు వి. మురళీకృష్ణ, దళిత్ ఇడియన్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామార్స్ జిల్లా కో-ఆర్డినేటర్ రాజామణి, జెఆర్‌డి టాటా అసోసియేషన్ చైర్మన్ వినోద్, ఇండస్ట్రీస్ జీఎం బి. సాంబయ్య, ఏపి ఎస్ఐసి జోనల్ మేనేజర్ బాబ్జి, డిఆర్‌డిఏ పిడి నాంచారయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామల్లేహి, ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ డా. జె.సుమన్, డా. రత్నప్రియదర్శిని, యోగా శిక్షకులు సత్యనారాయణ ఎస్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ యుగేందర్ పాల్గొన్నారు.

## తప్పులు కప్పిపుచ్చుకునేందుకు
# బురదజల్లే యత్నం



**నకిలీ పట్టాలతో పేదలను మోసం చేసిన పేర్నినాని**

**దొంగపట్టాలపై విచారణతో వణికి పోతున్నాడు**

**అరెస్ట్ భయంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న నాని**

**మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్టణం: చేసిన తప్పులను కప్పిపుచ్చుకు నేందుకు బురదజల్లే కార్యక్రమాలకు మాజీమంత్రి పేర్ని నాని పాల్పడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఎన్నికల్లో తన కొడుకుని గెలిపిచుకోవడం కోసం పడరానిపాట్లు పడి, చేయరాని తప్పులు చేశారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని నకిలీ పట్టాల వ్యవహారంపై మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్ చేశారు. పేర్ని నానికి మతిభ్రమించిందని ఆరోపించారు. అరెస్ట్ భయంతో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి నేతలను ఎందరినో చరిత్రలో చూశామని.. అవాకులు చవాకులు పేలిన చాలమంది నేతలు కాలగర్భంలో కలిసిపోయారని ఆక్షేపించారు. దొంగ పట్టాలు సృష్టించి అమాయక పేద ప్రజలకు పంచి పెట్టి మోసం చేశారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఆనాడు తహసీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి పూట దొంగ పట్టాలు తయారు చేయడాన్ని తాము రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని అన్నారు. స్ట్రీట్ ఫీల్డ్ పేరుతో పట్టాలు ఇచ్చి పేదలను మోసం చేశారని మండిపడ్డారు. నాడు పేర్ని నాని ఇచ్చిన దొంగ పట్టాలపై విచారణ జరుగుతుంటే గజ గజ వణికిపోతున్నాడని సెటైర్లు గుప్పించారు. తండ్రీ కొడుకులు ఇద్దరూ పారిపోయి హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ పిటీషన్లు వేశారని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఎన్నికల కోడ్ వచ్చే వరకు తహసీల్దార్‌గా సునీల్ ఉన్నారని చెబుతున్నావ్.. ఎక్కడ ఉన్నారో చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. కోడ్ వచ్చిన సమయంలో సునీల్ అనపర్తిలో ఉన్నారని గుర్తుచేశారు. పేర్ని నానికి ఆయన భార్య మీద అంత ప్రేమ ఉంటే పేదల బియ్యం బొక్కేవారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పేర్ని నాని గోడౌన్ నుంచి కాకినాడ పోర్టుకు వెళ్లిన ప్రతి లారీ సీసీ ఫుటేజ్ టోల్ గేట్ల దగ్గర సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయని తెలిపారు. న్యాయాధికారి ఆదేశాలతోనే పేర్ని నాని భార్యను విచారించారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్న పేర్ని నానిని చూసి రాష్ట్ర ప్రజలంతా ఒక బఫూన్‌లా చూస్తున్నారు. నీలాంటి వాళ్ల రాజకీయాల్లో అనర్హులు.. నీపై అనర్హత వేటు- వేయాలి. గతంలో 6400 టిడ్కో ఇళ్లు కడితే పేదలు ఇవ్వడానికి మీకెందుకు మనసు రాలేదు.. ఇళ్ల స్థలాల పేరుతో భూములు కొని కమీషన్లకు పాల్పడ్డాడు. గ్రామాల్లో స్మశానాలను సైతం కాజేశారు. మెడికల్ కాలేజ్ భూముల కొనుగోళ్లలో అవినీతి జరిగిందని కాగ్ మొట్టికాయలు వేయడం నిజం కాదా..? గిలకలదిండిలో సీఆర్జెడ్ భూములిస్తే పట్టాలు రావని ఆ నాడు మేము పోరాడం. కలెక్టర్‌ని నకిలీ పట్టాల విషయంలో కోర్టు మెట్లు- ఎక్కే పరిస్థితి తీసుకొచ్చావ్.. ఆ నాడు నేను పోరాట ఫలితంగానే నువ్వు అక్కడి పేదలకు భూములు కొని ఇచ్చారు.. ఆ భూముల కొనుగోళ్లలోనూ కమిషన్లు కొట్టు-కున్నారు. బందరుకోటలో గతంలో నువ్వు ఇచ్చిన దేవనబోయిన రాము భూములకు ఇప్పటికీ పట్టాలు రాని పరిస్థితి.. బందరు పోర్టును నేనే కట్టా.. నేనే కట్టా అంటు-న్నావ్..నాడు మేం చేసిన ఉద్యమ ఫలితమే బందర్ పోర్టు. 2006లో బందర్ పోర్టును రాజశేఖరరెడ్డి గోగులేరుకు తరలిస్తే నాకు అభ్యంతరం లేదని సంతకం పెట్టిన వ్యక్తివి నువ్వు.. ఆ తర్వాత మేం చేసిన ప్రజా ఉద్యమానికి దిగి వచ్చి మా అమ్మ మీద ఒట్టు-.. పెదపట్నంలోనే పోర్టు అన్న వ్యక్తివి కూడా నువ్వే.. 2014 ఎన్నికల్లో పోర్టు పనులు ప్రారంభించకపోతే కోనేరుసెంటర్‌లో మోకాళ్లపై నిలబడి ముక్కును నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న వ్యక్తి నువ్వు కాదా' అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నల వర్షం కురిపించారు. గత టీడీపీ ప్రభుత్వం 2014లో వచ్చిన తర్వాత ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ పర్చేజింగ్, భూసేకరణ పాలసీల కింద భూములు సేకరించాం. భూముల సేకరణలో అనేక ఇబ్బందులు పెట్టావ్.

రెండుసార్లు జగన్‌ని తీసుకొచ్చి భూములు ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశావ్.. వీటన్నింటినీ అధిగమించి గత టీ-డీపీ ప్రభుత్వంలో పోర్టు పనులు ప్రారంభిస్తే 2019లో అధికారంలోకి వచ్చిన మీరు ఆ పనులు ఆపివేశారు. గతంలో బాలశౌరి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి కొంత నిధులు తెస్తే ఎన్నికల ముందు పోర్టు పనులు ప్రారంభించారు. నేడు ఆ పనులను 67శాతం మేం పూర్తి చేశాం. 2026 జూన్ తర్వాత పోర్టును ఆపరేషన్‌లోకి తీసుకువస్తాం.

ప్రభుత్వ అధికారులను, ఉద్యోగులను బెదిరించాలని చూస్తే సహించేది లేదు. అధికారులపై అభియోగాలు మోపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. మసులా బీచ్ ఫెస్టివల్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు.. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. మచిలీపట్నం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం' అని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# విమాన ప్రమాదంతో అంటుకున్న ఇంధనం



అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదం వందల కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది. ప్రమాదానికి కారణమేంటనే దానిపై స్పష్టత రానప్పటికీ.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ విమానం కూలిన తర్వాత ఘటనా స్థలంలో 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక చర్యలు అత్యంత క్లిష్టంగా మారినట్లు- పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉందని, మంటలు వ్యాపించడంతో ఎవరినీ కాపాడే పరిస్థితి లేకుండా పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై ఎస్‌డీఆర్‌ఎఫ్ అధికారి ఒకరు స్పందించారు. ప్రమాదం గురించి సమాచారం రాగానే మధ్యాహ్నం 2-2.30 గంటల ప్రాంతంలో మా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అంతకుముందే హాస్టల్‌లో శిథిలాల కింద చిక్కుకున్న కొంతమందిని స్థానికులు కాపాడారు. మంటలు వ్యాపించడం ఎక్కువైన తర్వాత పరిస్థితి చేదాటిపోయిందని ఆ అధికారి వివరించారు. గతంలో మేం ఎన్నో సహాయక చర్యలు చేపట్టాం. కానీ, ఇలాంటి విపత్తును ఇంతకుముందెప్పుడూ చూడలేదు. విమానంలోని ఇంధన ట్యాంక్ పేలిపోవడంతో అగ్నిగోళం ఏర్పడింది. క్షణాల వ్యవధిలోనే అక్కడి ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగింది. దీంతో బయటపడే అవకాశం లేకుండా పోయింది. మేం పీపీఈ కిట్లు- వేసుకొని ఘటనాస్థలానికి చేరుకున్నా.. వేడి తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. పక్షులు, శునకాలు కూడా పారిపోలేనంత స్థాయిలో ఉష్ణోగ్రత ఉంది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో పలు పక్షులు, శునకాలు కాలిబూడిదయ్యాయి. ఎటుచూసినా శిథిలాలే కన్పించాయి. వాటి కింద తీవ్రంగా కాలిపోయిన ప్రయాణికులను గుర్తించడం సవాల్‌గా మారిందని మరో అధికారి ఆ భయానక దృశ్యాలను గుర్తుచేసుకున్నారు. ఈ ప్రమాదంలో విమానంలోని 241 మందితో పాటు- వైద్యకళాశాల హాస్టల్‌లో ఉన్న 24 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలకు అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించారు. ప్రమాదం ధాటికి చాలా మృతదేహాలు గుర్తుపట్టలేనివిధంగా కాలిపోయాయి.

# ట్రంప్ తీరుతో అమెరికాలో అలజడి

## ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందన్న ఆందోళన

## స్థానిక గవర్నర్లు సైతం ట్రంప్‌పై అసంతృప్తి



**వాషింగ్టన్:** ఎన్నికలకు ముందే వలస కార్మికులను పంపివేస్తానని ట్రంప్ వాగ్దానం చేశాడు. ఆ మేరకు ఇప్పుడు లాస్ ఏంజల్స్ నగరంలో చిచ్చు పెట్టాడు. సైన్యాన్ని వెనక్కు తీసుకోవాలని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ గవిన్ న్యూసమ్ డిమాండ్ చేశాడు, ట్రంప్ చర్య రాష్ట్ర సార్వభౌమత్వాన్ని హరించటమే అన్నాడు. శాంతి భద్రతలకు విఘాతం కలగాలని వాంఛిస్తున్న ట్రంప్‌కు అలాంటి అవకాశం ఇవ్వవద్దని పౌరులను కోరాడు. నగర మేయర్ కరేన్ బాస్ కూడా గవర్నర్‌ను సమర్థిస్తూ ట్రంప్ చర్య అశాంతిని రెచ్చగొట్టినట్లు ఆమె వ్యాఖ్యానించారు. నగర కౌన్సిల్లోని 15 మంది సభ్యులు కూడా మిలిటరీ చర్యను ఖండించారు. వారి వైఫల్యం కారణంగానే తాను మిలిటరీని పంపినట్లు ట్రంప్ సమర్థించుకున్నాడు.

అమెరికన్ కమ్యూనిటీ సర్వే ప్రకారం వలస వచ్చిన వారు ఫెడరల్ ప్రభుత్వానికి 2022లో 383 బిలియన్ డాలర్లు, రాష్ట్ర, స్థానిక సంస్థలకు 196 బిలియన్ డాలర్లు రాబడి చేకూర్చారు. నమోదు కాని కార్మికులు, ఆదాయ, సామాజిక భద్రత పన్నులే మొత్తం వంద బిలియన్ డాలర్లకు పైగా ఉన్నాయి. చిత్రం ఏమిటంటే నిరుద్యోగ, ఆరోగ్య బీమా వారికి వర్తించకపోయినా పన్ను చెల్లించారు. 2033 నాటికి మరో 5.2 శాతం వలస కార్మికులు పెరుగుతారని వారి వలన ఏడు లక్షల కోట్ల డాలర్ల మేర తోడవుతుందని, జీడిపి 8.7 లక్షల కోట్ల డాలర్లు పెరగటంతో పాటు ఫెడరల్ ప్రభుత్వానికి 1.2 లక్షల కోట్ల పన్ను ఆదాయం పెరిగి, 900 బిలియన్ డాలర్ల లోటు తగ్గుతుందని అంచనాలు వెలువడ్డాయి. అంటే తమకు ఎలాంటి హక్కులు లేకున్నా పన్నులు మాత్రం చెల్లిస్తున్నారు. వెట్టిచాకిరీ చేస్తున్నారు. అలాంటివారు అమెరికాలో భాగంగా అక్కడి ప్రజలు ఆమోదించారు. కానీ ట్రంప్ ఆలోచనలు చర్యలు వేరుగా ఉన్నాయి. విదేశీ చొరబాటుదార్లు, నేరగాళ్ల ఆక్రమించినట్లుగా ట్రంప్ ప్రచారం చేసుకుంటున్నాడు. రికార్డుల్లో నమోదు కాని వారితో సహా విదేశాల్లో జన్మించిన కార్మికులు 18.6 శాతం (2.91 కోట్ల మంది) అని 2023 కార్మిక శాఖ వివరాలు తెలిపాయి. అంతకు ముందు ఏడాది 18.1 శాతం ఉన్నారు. వీరిలో 47.6 శాతం మంది మెక్సికో, ఇతర లాటిన్ అమెరికా దేశాల నుంచి వచ్చిన వారు కాగా 25.1 శాతం ఆసియా ఖండం నుంచి ఉన్నారు. అధికారికంగా నమోదు కాని వారు 83 లక్షల మంది ఉన్నట్లు, వారిలో మెక్సికో నుంచి 30 శాతం, మధ్య, దక్షిణ అమెరికా దేశాల నుంచి 20, ఆసియా నుంచి 15 శాతం ఉన్నట్లు న్యూయార్క్ వలస అధ్యయన కేంద్రం అంచనా వేసింది.

జనాభాలో వలస వచ్చిన వారు 13.8 శాతం, వీరిలో కొందరు వాణిజ్యాలను కూడా ప్రారంభించారు, వారి ద్వారా 2022 ఒక్క ఏడాదే 110 బిలియన్ డాలర్ల రాబడి వచ్చిందని లెక్కలు చెబుతున్నాయి. వీరందరినీ పంపించివేయాలంటే ఏడాదికి 500 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతాయని, రానున్న పది సంవత్సరాలలో కార్మికుల కొరత ఏర్పడుతుందని, జిడిపి 5.1 లక్షల కోట్ల డాలర్లు తగ్గుతుందని తెలుసు. వలసదారులను బహిష్కరిస్తామని ట్రంప్ వాగ్దానం చేశాడు. మిలిటరీని దించటాన్ని డెమోక్రటిక్ పార్టీకి చెందిన 22 రాష్ట్రాల గవర్నర్లు ఒక ప్రకటనలో ఖండించారు. ట్రంప్ అధికార దుర్వినియోగం, దుర్మార్గమైన, విభజించే చర్య అన్నారు. మెక్సికన్లు లాస్ ఏంజల్స్ నగరంలో నివశించటాన్ని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్‌బామ్ సమర్థించారు. వారు మంచి వారు, నిజాయితీ పరులు, నేరస్తులు కాదు, తమ కుటుంబాలకు తోడుగా ఉండేందుకు, మెరుగైన జీవితం కోసం వారంతట వారే వెళ్లారని ఆమె అన్నారు. నిరసనకారులు అమెరికా పతాకాలతో పాటు మెక్సికో జాతీయ జెండాలను కూడా ప్రదర్శించారు. వాటిని చూపుతూ చూడండి విదేశీయులు మన దేశాన్ని ఎలా ఆక్రమించుకున్నారో వారిని బయటికి పంపవద్దా అంటూ రెచ్చగొడుతున్నారు. తాము అమెరికాకు వలస వచ్చామని, ఇక్కడే పిల్లలను కని పౌరులమయ్యామని,

తమ వారసత్వానికి చిహ్నంగా మెక్సికో పతాకాలను ప్రదర్శిస్తూ దమనకాండకు నిరసన తెలుపుతున్నట్లు- ప్రదర్శకులు సమర్థించుకుంటున్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్నవారిని రెచ్చగొట్టేందుకు ముసుగులు ధరించిన రహస్య పోలీసులను వినియోగించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. నిరసన కారులు అనుమానం వచ్చి ఎవరని ప్రశ్నిస్తే సమాధానం లేకపోగా బెదిరింపులకు దిగుతున్నారు. తమకు అడ్డుపడితే గవర్నర్, నగర మేయర్లనూ అరెస్టు చేస్తామని ట్రంప్ యంత్రాంగం బెదిరించింది. ఈ దమనకాండకు నిరసనగా అనేక నగరాల్లో ప్రదర్శనలు జరపాలని పిలుపు నిచ్చారు.

అనేక మంది స్థానిక అమెరికన్లు వలస వచ్చిన వారు తమ సోదరులే అంటూ మద్దతు తెలుపుతున్నారు. ఒకవైపు ప్రతికూల పన్నులతో ప్రపంచ దేశాల మీద దాడికి దిగిన ట్రంప్ దేశీయంగా వలసలు వచ్చారనే పేరుతో మిలిటరీ దాడులకు దిగాడు. అమెరికా ఆర్థిక వ్యవస్థలో ముదురుతున్న సమస్యలకు ప్రతిరూపాలే ఈ దాడులని చెప్పుకోవాలి. ట్రంప్ విధానాలతో ఇప్పుడు అమెరికా ఆర్థికంగా చితికిపోవడం ఖాయమని అంటున్నారు. సుంకాలతో ప్రపంచ దేశాలను రెచ్చగొడుతున్నారు.

# రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం అరుదు

**టేకాఫ్ కాగానే ప్రమాదానికి అదే కారణం**

**బ్లాక్‌బాక్స్ ఆధారంగా ప్రమాద కారణాల విశ్లేషణ**



**అహ్మదాబాద్:** గుజరాత్ రాష్ట్రంఅహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలి 241 మంది ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని దిగ్భ్రమలో ముంచింది. ఎందుకిలా జరిగిందన్న విశ్లేషణలు మొదలయ్యాయి. విమానానికి ఉన్న రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం అన్నది అరుదైన విషయంగా పలువురు నిపుణులు భావిస్తున్నారు. అదికూడా టేకాఫ్ అయిన నిముషాల్లోనే జరగడం వంది అరుదని చెబుతున్నారు. ఇంజన్‌లో సాంకేతిక సమస్య వల్లే అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. విమానానికి ఉన్న రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం వల్ల ప్రమాదం జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు. ఒక ఇంజన్‌లో సాంకేతికంగా లోపం వస్తే మరో ఇంజిన్‌తో విమానం నడుస్తుంది. కానీ గురువారం జరిగిన అహ్మదాబాద్ ప్రమాద సంఘటనలో రెండు ఇంజన్లు ఫెయిల్ కావడంతో ప్రమాదం జరిగిందని అంటున్నారు. ఇదో అరుదైన ఘటనగా వారు చెబుతున్నారు. ఇలాంటి సందర్భాలు తక్కువని భావిస్తున్నారు. రెండు ఇంజన్లకు ఇంధనం అందకపోవడం వల్ల ఒక్కసారిగా కుప్పకూలి పోయి ఉంటుందని అన్నారు. టేకాఫ్ అయిన క్షణాల్లోనే విమానానికి సిగ్నల్ వ్యవస్థ కట్ అయిందని... ఇంధనం కూడా అందలేదని అందుకే విమానం కూలిందని అన్నారు. విమాన ప్రమాదాలను మూడు రకాలుగా చూస్తారు. పక్షులు ఢీ కొట్టినా , వాతావరణం ప్రతికూలంగా ఉన్నా, టెక్నికల్ ఎర్రర్ వచ్చినా ప్రమాదాలు జరుగు తుంటాయి. దేశంలో ఇప్పటి వరకు రెండు ఇంజన్లు ఫెయిల్ అయ్యి ప్రమాదం జరగడం ఇదే మొదటిసారి. బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేస్తే కెప్టెన్, ఫైలెట్ ఏం అలర్ట్ ఇచ్చారో తెలుస్తుంది. కెప్టెన్ మే డే అని అలర్ట్ అయితే ఏటీసీకి అందజేసినట్లు తెలుస్తోంది. రెండు ఇంజన్లు ఫెయిల్ అయినప్పుడు ఏటీసీ కూడా ఏమీ చేయలేదు . ఏటీసీ కేవలం సిగ్నల్ వ్యవస్థతో పాటు అబ్జర్వేషన్‌ను మాత్రమే చేయగలదని చెప్పుకొచ్చారు. 787 డ్రీం లైనర్ విమానం అత్యంత పటిష్టమైనదన్నారు. టెక్నికల్ సమస్యలు తక్కువగా వస్తాయన్నారు. గత 11 ఏళ్లుగా ఈ విమానం సేవలు అందిస్తోంది. కానీ తాజాగా జరిగిన ప్రమాదంలో మాత్రం 787 డ్రీమ్ లైనర్ కూడా ఫెయిల్ అయింది. నిజానికి విమానం బయలుదేరడానికి ముందు టెక్నికల్ సిబ్బంది తనిఖీలు చేస్తారు. వారు ఎలాంటి ఎర్రర్‌ను గుర్తించకపోవడం అన్నది అనుమానాలకు తావిస్తోంది. అందుకే అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై బ్లాక్ బాక్స్ డీకోడ్ చేస్తే అసలు విషయం తెలుస్తుందని నిపుణులు అంటున్నారు. బ్లాక్ బాక్స్‌లో కేవలం పైలెట్, కో పైలెట్ మాత్రమే వాయిస్ రికార్డు అవుతాయి తప్ప.. ప్రయాణికుల వాయిస్‌లు రికార్డ్ కావు. పైలెట్, కో పైలట్ ప్రయాణికులకు ఏదైనా అలర్ట్ చేసినా, సూచనలు చేసినా అవి రికార్డు అయ్యే ఛాన్స్ ఉంటుది. బ్లాక్ బాక్స్ అనేది మంటల్లో కాలిపోకుండా ఉండే విధంగా దాన్ని రూపొందిస్తారు. ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాలు చూస్తే టేక్ ఆఫ్ అయ్యే సమయంలో మాత్రమే ఎక్కువగా టెక్నికల్ సమస్యలు వచ్చిందన్నారు. ఇప్పటి వరకు టెక్నికల్ సమస్యల ఆధారంగానే ప్రమాద ఘటనపై విచారణ సాగుతోంది. ఇకపోతే ఇందులో విద్రోహానికి సంబంధించిన ఆనవాళ్లు ఉన్నాయా లేవా అన్న కోణంలోనూ దర్యాప్తు చేస్తారు.

# తల్లికి వందనంపై దుష్ప్రచారాలు

**అసత్య ఆరోపణలపై క్షమాపణలు చెప్పాలి**

**వైకాపా నేతలకు మంత్రి లోకేశ్ హెచ్చరిక**



**విజయవాడ:** తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు తన ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతల ఆరోపణలపై మంతరి లోకేశ్ ఘాటుగా స్పందించారు. వీటిపై తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రూ.2వేలు నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వైకాపా హయాంలో విద్యాశాఖను నాశనం చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రి ఏం చేశారో మాకు తెలియదు. ప్రభుత్వ బడుల్లో ఎంతమంది చదువుతున్నారో తెలుసుకునేందుకు వందరోజులు పట్టిందని మంత్రి లోకేశ్ అన్నారు. రాష్ట్రంలోని 80శాతం మంది పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందించామని లోకేశ్ తెలిపారు. స్కూళ్లు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు అందించాం. మిగిలిన 20శాతం మందికి ఈనెల 20వ తేదీ లోపు అందిస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. కొందరి ఖాతాలు యాక్టివ్ లేక నిధులు తిరిగి వచ్చాయి. ఆయా ఖాతాలు యాక్టివ్ చేసుకోవాలని తల్లులను కోరుతున్నాం. ఖాతాలు యాక్టివ్ అయ్యాక తల్లికి వందనం నగదు వేస్తాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్- వన్ టీచర్ మోడల్ తీసుకొచ్చాం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో ఏడాదిలో చూపిస్తాం. ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సోమవారం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తాం. మెగా డీఎస్సీ నియామక పక్రియ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో నాణ్యత పెంచాలనేదే మా లక్ష్యం అన్నారు. అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం వర్తించదు.

# ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతుభరోసా ఆగదు



**రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి**
**కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి**
**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది**
**ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు– రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. రైతు బంధు పేరుతో గతంలో అన్ని పథకాలు ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లని వెల్లడించారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో షిప్ రాకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అన్ని జబ్బులకూ కారణం యూరియా. కేంద్రానికి కూడా సలహా ఇచ్చాను. యూరియా తగ్గిస్తే మన పంటలకు ప్రపంచ మార్కెట్ లో విలువ పెరుగుతుందని అన్నారు. డ్రై ల్యాండ్ పంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు–, గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా మద్దతు ఇస్తామని చెప్పారు. తోటలు వేసిన రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చే యోచనలో ఉన్నామన్నారు. పెంచిన మద్దతు మొత్తం రూ.6,000. మునుపు రూ.5,000 ఇస్తే, ఇప్పుడు పెంచాం అని తెలిపారు.

పామాయిల్ ఉత్పత్తిపై ప్రాముఖ్యత పెరుగుతోంది. కొణిజర్లలో రిఫైనరీ, సీడ్ గార్డెన్ ఏర్పాటు– అవుతుంది.

ఇది దేశంలో ఎక్కడా లేనిది. వచ్చే సీజన్‌కు వెంసూర్, కొణిజర్ల ఫ్యాక్టరీలు సిద్ధం చేస్తాం అని వెల్లడించారు. తెలంగాణలో మినిమం గ్యారెంటీ– ప్రైస్ ఉండాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురాగలమని భావిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో టాప్ లో ఉందని గుర్తుచేశారు. కాళేశ్వరంపై ఈటల రాజేందర్ ఆరోపణలపై స్పందిస్తూ, కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు, కానీ అభివృద్ధి జరగాలని అన్నారు. అలాగే మార్కెట్ చైర్మన్ నియామకం ఎమ్మెల్యే పరిధిలో జరిగిందని పేర్కొన్నారు.

# సత్యనారాయణ వ్రత టిక్కెట్ల ధర 200 పెంపు




యాదగిరిగుట్ట: ప్రఖ్యాత పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శనం కోసం నిత్యం వేల మంది భక్తులు తరలి వస్తుంటారు. ఇక, పండుగలు, ప్రత్యేక పర్వదినాలు, వారాంతాల్లో యాదగిరిగుట్టలో రద్దీ భారీగా ఉంటుంది. అయితే, యాదాద్రి ఆలయానికి వచ్చే భక్తుల్లో ఎక్కువ మంది ఇక్కడ సత్యనారాయణ స్వామి వ్రతం చేయించుకోవడానికి ఆసక్తి చూపిస్తారు. ఈ క్రమంలో ఆలయ దేవస్థానం అధికారులు నరసింహస్వామి భక్తులకు షాక్ ఇచ్చారు. వ్రతం టికెట్ ధరను భారీగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. యాదగిరిగుట్ట దేవాలయంలో నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతం టికెట్ ధరలను పెంచుతూ ఈవో వెంకట్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు యాదాద్రిలో వ్రతం టికెట్ ధర రూ. 800గా ఉండగా.. దాన్ని ఇప్పుడు రూ. 1000కి పెంచారు. సత్యనారాయణ స్వామి వ్రతం విషయానికి వస్తే.. అన్నవరం తర్వాత ఎక్కువగా యాదగిరిగుట్టలోనే వ్రతాలు చేయించుకుంటారు. ఇప్పుడీ టికెట్ రేటు పెంచడంపై భక్తులు ఆగ్రహంచెందారు. ఇప్పటివరకు టికెట్ తీసుకుంటే.. భక్తులకు పూజా సామగ్రిని ఇచ్చేవారు.. ఇక, ఇప్పటి నుంచి ఈ టికెట్ మీద భక్తులకు పూజ సామగ్రితో పాటుగా స్వామివారి శేష వస్త్రాలు అలాగే, సత్యనారాయణస్వామి విగ్రహ ప్రతిమ కూడా అందజేయనున్నారు. పెరిగిన టికెట్ ధరలు వెంటనే అమల్లోకి రానున్నాయి.



# సిఎంను కలిసిన కొత్త మంత్రులు

**అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిల కృతజ్ఞతలు**

**హైదరాబాద్:** మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలు తెలిపారు .జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.

# మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్

**అమృత సంకల్ప్ క్లినిక్ ప్రారంభించిన కెటిఆర్**

**హైదరాబాద్:** మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గమని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అమృత సంకల్ప్ పేరుతో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మానసిక అనారోగ్యాన్ని కేవలం అనారోగ్య సమస్యగా మాత్రమే కాదని, వెల్‌నెస్ లెన్స్ ద్వారా కూడా చూడాలని అన్నారు. ఈ మార్పునకు నాయకత్వం వహించడానికి డాక్టర్ సురేంద్ర ముందుకు రావడం ప్రశంస నీయమని కొనియాడారు. దీర్ఘకాలిక భావోద్వేగ స్థితిస్థాపకతను పెంపొందించడంతో పాటు– మానసిక అనారోగ్యానికి చికిత్స చేసే క్లినిక్ సమగ్ర విధానాన్ని ఆయన ప్రశంసించారు. మీ క్లినిక్ పిల్లలు, పెద్దలు, వృద్ధులకు క్రమబద్ధమైన సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. దీంతో ఒత్తిడి, ఆందోళన, నిరాశ, సంబంధ సమస్యలు, ఓసీడీ, వ్యసనంతో పాటు– మరింత తీవ్రమైన పరిస్థితులతో సహా విస్తృతశ్రేణి సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో పాటు– ముఖ్యమైనదని కేటీ–ఆర్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవనశైలి వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు– మానసిక ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనదిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడుతోంది. కేవలం శారీరక బాధలు మాత్రమే కాకుండా, మానసిక రుగ్మతలు, సమస్యల విషయంలో కూడా ప్రజలు అవసరమైన వైద్యుల సహాయాన్ని పొందాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సందర్భంలో ఈ రోజు ప్రారంభించిన ఈ తరహా సౌకర్యాలు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అనేక మానసిక సమస్యలను తల్లిదండ్రులకు, స్నేహితులకు చెప్పుకునే పరిస్థితి లేకపోవడం వల్ల... మానసిక నిపుణులు, మానసిక వైద్యుల సహకారంతో స్వాంతన
పొందే అవకాశం కలుగుతుంది. మానసిక సమస్యలకు చికిత్స తీసుకోవడం అనేది అవమానకరం కాదనే విషయాన్ని సమాజం అర్థం చేసుకోవాలి. దీనిపై ఉన్న నెగటివ్ అభిప్రాయం మారాల్సిన అవసరం ఉంది.' అని కేటీఆర్ అన్నారు.

# ఇక్రిశాట్ స్కూల్‌ను సందర్శించిన పవన్

**మార్క్ శంకర్ అడ్మిషన్ కోసమేనని సమాచారం**



**పటాన్‌చెరు:** ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ శివారు సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌ను సందర్శించారు. ఒక తండ్రిగా తన విధి నిర్వహణ కోసం డిప్యూటీ– సిఎం సెలవు తీసుకున్నారని, కుమారుని అడ్మిషన్ కోసం ఆయన అక్కడికి వెళ్లారని సమాచారం. అడ్మిషన్‌కు సంబంధించి వివరాలను సేకరించారని, పాఠశాలలో సౌకర్యాలను కూడా తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక వార్త వెలువడలేదు. ఇటీవల సింగపూర్‌లో మార్క్ శంకర్ చదువుతున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. మార్క్ శంకర్‌ను తీసుకువచ్చేందుకు చిరంజీవి, ఆయన భార్య సురేఖలతో కలిసి డిప్యూటీ– సిఎం పవన్ కళ్యాణ్ సింగపూర్ వెళ్లారు. మార్క్ శంకర్‌ను ఇక్కడికి తీసుకుని వచ్చేందుకు నిర్ణయించి ఇక్రిశాట్ ఐఎస్‌హెచ్‌ను సందర్శించి.. అక్కడి టీచర్లతో మాట్లాడారు. కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌ను ఇక్రిశాట్‌లో చేర్పించేందుకే పవన్ అక్కడకు వెళ్లినట్లు– తెలుస్తోంది. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో పవన్, అన్నా లెజినోవా కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారు. ఈ ఘటనలో మార్క్ కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. అంతేకాకుండా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో ఇబ్బందిపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే మార్క్ శంకర్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. కుమారిడికి ప్రమాదం జరిగిన సమయంలో పవన్ కళ్యాణ్ అల్లూరి సీతారామారాజు జిల్లా అరకు పర్యటనలో ఉన్నారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ– సీఎం హుటాహుటిన సింగపూర్‌కు వెళ్లారు. అక్కడ చికిత్స తరువాత మార్క్ శంకర్‌ను ఇండియాకు తీసుకుని వచ్చేశారు. అనంతరం ఇక్కడ కూడా కొద్దిరోజుల పాటు– చిన్నారికి చికిత్స చేయించారు. ఇప్పుడు మార్క్ శంకర్ పూర్తిగా కోలుకున్నారు. ఈ ఘటన తర్వాత కుమారుడు మార్క్ శంకర్‌ను ఇండియాలోనే చదవించాలని పవన్ నిర్ణయించినట్లు– సమాచారం. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో మార్క్‌ను చేర్పించేందుకే అడ్మిషన్ కోసం పవన్ అక్కడకు వెళ్లినట్లు– తెలుస్తోంది.

# దళితులపై అక్రమకేసులు దారుణం

**జైలులో ములాఖత్‌లో పరామర్శించిన ఎంపి కొండా**



హైదరాబాద్: దళితులపై రేవంత్‌రెడ్డి సర్కారు అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు తరలించడం అన్యాయమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగర శివారు మైలార్‌దేవ్‌పల్లి పరిధి అత్తాపూర్‌లోని స్థానికులపై పెట్టిన అక్రమ కేసులపై పార్లమెంటు–లో ప్రస్తావించనున్నట్లు– తెలిపారు. మూడు రోజుల క్రితం జంతు కళేబరాలను వాంబే కాలనీలోని దళిత వాడకు తరలిస్తుండగా కొందరు యువకులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు సుమారు 21 మందిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈక్రమంలో చంచల్‌గూడ జైలులో ఉన్న హిందూ దళిత కార్యకర్తలను కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ములాఖత్ ద్వారా పరామర్శించారు. దళిత వాడలో జంతు వ్యర్థ పదార్థాలను వేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులపై పార్లమెంటులో ప్రస్తావించడమే కాకుండా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలుస్తామన్నారు.

# ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా

**అహ్మదాబాద్ చేరుకున్న ప్రధాని**
**ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోదీ**
**ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు**
**ఘటనపై విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష**
**ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ**



అహ్మదాబాద్: అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు.



# సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా




అహ్మదాబాద్,: అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ–171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు– ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు.

నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు–చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11–ఏ సీటు–లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి.

గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు.

# రాజాసాబ్ టీజర్ విజువల్స్ లీక్

## షేర్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక




ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' జూన్ 16న ఈ సినిమా టీజర్ విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దీనికి లీకుల బెడద మొదలైంది. టీజర్ విజువల్ వీడియోలు కొన్ని నెట్టింట లీక్ అయ్యాయి. దీనిపై టీమ్ స్పందించింది. లీక్ కంటెంట్‌ను షేర్ చేసేవాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఎవరైనా 'రాజాసాబ్' కంటెంట్‌కు సంబంధించిన అనధికారక వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తే వారి సోషల్ మీడియా అకౌంట్‌ను తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు చిత్రబృందం ఎంతో కష్టపడుతోందని దానికి అందరూ సహకరించాలని కోరింది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ఇది విడుదల కానుంది. దీని టీజర్ జూన్ 16న రిలీజ్ చేయనున్నట్లు టీ–మ్ ఇప్పటికే ప్రకటించింది. ఈ టీజర్ రిలీజ్ కోసం ఓ భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేసినట్లు– వార్తలు వస్తున్నాయి. దీనికోసం జాతీయ మీడియాకు కూడా ఆహ్వానాలు అందినట్లు– సమాచారం. ఈ ఈవెంట్‌లో 'రాజాసాబ్' కోసం వేసిన భారీ సెట్‌ను కూడా చూపించనున్నట్లు– తెలుస్తోంది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# కుబేరా ప్రీఈవెంట్ వాయిదా...

## 15కు రీషెడ్యూల్




ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల రూపొందించిన చిత్రం 'కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా పడింది. అహ్మదాబాద్ విమానప్రమాదం కారణంగా వాయిదా వేశారు. ధనుష్, రష్మిక ,నాగార్జున కీలక పాత్రలో నటించారు. త్వరలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్న నేపథ్యంలో శు క్రవారం 'కుబేర' ఈవెంట్ నిర్వహించాలని టీమ్ భావించింది. గురువారం జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం దృష్ట్యా ఆ ఈవెంట్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను తిరిగి జూన్ 15న ఆదివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు చెప్పింది. ముందు అనుకున్నవిధంగానే హైదరాబాద్‌లోనే ఈ కార్యక్రమం జరగనుందని తెలిపింది. సునీల్ నారంగ్, పుస్కర్ రామ్‌మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన వ్యక్తికి.. వీధుల్లో జీవించే ఓ అతి పేదవాడికి మధ్య జరిగే సంఘర్షణే ఈ చిత్ర ప్రధాన ఇతివృత్తం. ఇందులో హవాలా, మనీలాండరింగ్ తదితర అంశాలు మిళితమై ఉంటాయి. దీంట్లో నటులు ఎక్కడా కనిపించరు. కేవలం పాత్రలు మాత్రమే కనిపిస్తాయని పుస్కర్ రామ్‌మోహన్‌రావు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో దీనిని విడుదల చేయనున్నట్లు– చెప్పారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన 'కుబేర' ఈనెల 20న విడుదల కానుంది.

# కూలీలో ఉంది నేనేనా అన్న అనుమానం

## నటుడు నాగార్జున వెల్లడి



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నాగార్జున ప్రస్తుతం రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పటికే 'కుబేర' విడుదలకు సిద్ధం కాగా.. మరోవైపు ఆయన నటించిన 'కూలీ' చిత్రం కూడా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు సినిమాలకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నారు నాగార్జున. ఒక ఇంటర్వ్యూలో నాగార్జున మాట్లాడుతూ.. దర్శకుడు శేఖర్ కమ్ముల అంటే తనకెంతో అభిమానమని తెలిపారు. తనతో 15 ఏళ్లుగా సినిమా చేయాలని చూస్తున్నాను. 'కుబేర'తో ఆ కల నెరవేరింది. శేఖర్ చిత్రాలు మిగతా సినిమాలకంటే చాలా భిన్నంగా ఉంటాయి. అయితే 'కుబేర' కథతో నా దగ్గరికి వచ్చినప్పుడు నేను షాక్ అయ్యాను. శేఖర్... నువ్వు నిజంగానే ఈ సినిమా చేయాలనుకుంటు న్నావా?' అని అడిగాను. అప్పుడు శేఖర్ అవును అని తెలిపాడు. 'కుబేర' కోసం శేఖర్ ఎంతో రీసెర్చ్ చేశాడు. ఈ సినిమాలో ఆయన చెప్పిన కొన్ని ఆసక్తికర విషయాలు విని నేనే షాక్ అయ్యాను. న్యాయంపై ఆయనకు బలమైన నమ్మకం ఉంది. ఏదో ఒక స్కామ్‌నో లేదా ఏ ఒక్కరినో ఆధారంగా చేసుకొని ఈ కథ రాయలేదు.

# ఆసక్తిగా ఎదురు చూసిన అఖిల్ వివాహం

అక్కినేని ఫ్యాన్స్ ఎంతో వైభవంగా జరిగింది. పెళ్లి తర్వాత అదే స్థాయిలో వివాహ రిసెప్షన్ సైతం జరిగింది. ప్రముఖులు, అక్కినేని ఫ్యామిలీ మెంబర్స్, ఫ్యాన్స్ పాల్గొన్న అఖిల్, జైనాబ్ వివాహ రిసెప్షన్‌లో నాగ చైతన్య, శోభితల జోడీ అందరి దృష్టిని ఆకర్షించింది. నాగ చైతన్య, శోభిత దూళిపాళ పెళ్లి తర్వాత ఇలా ఒక వేడుకలో జంటగా పాల్గొనడం ఇదే కావడంతో మీడియా వారి దృష్టిని సైతం ఆకర్షించారు. పెళ్లి తంతు, రిసెప్షన్‌లో అఖిల్, జైనాబ్‌ల తర్వాత ఎక్కువగా నాగ చైతన్య, శోభితల గురించి చర్చ జరిగిందని కూడా చాలా మంది చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో నాగ చైతన్య, శోభితల జోడీ ఫోటోలు ప్రముఖంగా వైరల్ అయ్యాయి.


పెళ్లిలో సాంప్రదాయ దుస్తుల్లో కనిపించిన శోభిత రిసెప్షన్‌లోనూ మోడ్రన్ లుక్‌లో కనిపించింది. రెడ్ ఔట్ ఫిట్ ధరించిన శోభిత తన చేతిలో అత్యంత ఖరీదైన బ్యాన్‌ను సైతం కలిగి ఉంది. ఆ బ్యాగ్ ఖరీదు దాదాపుగా రూ. 3.37 లక్షలు ఉంటుందని తెలుస్తోంది. సోషల్ మీడియాలో చాలా మంది శోభిత లుక్ గురించి, ఆమె చేతిలో ఉన్న బ్యాగ్ గురించి, ఆమె ధరించిన బ్లౌజ్ డిజైన్ గురించి ప్రశంసిస్తూ మాట్లాడుతూ ఉన్నారు. పెళ్లి కూతురు ధరించిన డ్రెస్ కంటే కూడా శోభిత ధరించిన ఔట్ ఫిట్ ఫ్యాషన్ ప్రేమికుల మనసు దోచినట్లుగా తెలుస్తోంది. మొత్తానికి శోభిత మరోసారి తన స్టైలిష్ ఔట్ ఫిట్‌తో వార్తల్లో నిలిచింది.

అక్కినేని వారి ఇంటి కోడలుగా శోభితపై చాలా బాధ్యత ఉంటుంది. ఆమె ప్రతి విషయంలోనూ చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. అందుకు తగ్గట్లుగానే శోభిత తన పబ్లిక్ అప్పియరెన్స్ సమయంలో చాలా హుందాగా, పద్ధతిగా ఉంటుంది. అదే సమయంలో ఆమె స్టైల్ ఐకాన్ మాదిరిగా అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ఫ్యాషన్ ప్రియులు అంటూ ఉంటారు. ఇలా సాంప్రదాయ బద్దంగా ఉంటూనే ఫ్యాషన్ గా కనిపించడం శోభితకు మాత్రమే సాధ్యమేమో అంటూ చాలా మంది కామెంట్ చేస్తున్నారు. నాగ చైతన్య ను వివాహం చేసుకున్న తర్వాత శోభిత సోషల్ మీడియాలో కాస్త తక్కువగా కనిపిస్తుంది అనే వారు ఉన్నారు.

పెళ్లికి ముందు వరుసగా సినిమాలు, సిరీస్‌లు చేసిన శోభిత ఈ మధ్య స్లో అయింది.


పెళ్లి హడావుడి కారణంగా ఆ మధ్య రెండు మూడు నెలలు పూర్తిగా షూటింగ్స్‌కి బ్రేక్ ఇచ్చింది. ఆ తర్వాత ఎప్పటిలాగే షూటింగ్స్ కు హాజరు అవుతుంది. కానీ ఈమె నటించిన సినిమాలు, సిరీస్‌లు ఇప్పట్లో ప్రేక్షకుల ముందుకు వచ్చే పరిస్థితి మాత్రం కనపడటం లేదు. త్వరలోనే నాగ చైతన్య, శోభిత కలిసి నటించాలని కోరుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. గతంలో నాగ చైతన్య, సమంత విడిపోక ముందు కలిసి నటించారు. ఆ సినిమాకు మంచి స్పందన వచ్చింది. కనుక భార్య భర్తలు అయిన నాగ చైతన్య, శోభిత కలిసి నటిస్తే కచ్చితంగా అన్ని విధాలుగా బాగుంటుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# జూలై 18న లాక్ చేసిన హరిహరవీరమల్లు?



ఎన్నో వాయిదాల తర్వాత హరిహర వీరమల్లు సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందని అందరూ భావించిన తరుణంలో, సిజీ వర్క్స్ పూర్తి కాకపోవడంతో సినిమాను నిరవధికంగా వాయిదా వేశారు. నిజానికి, ఈ సినిమా 12న రిలీజ్ కావాల్సి ఉంది. విజువల ఎఫెక్ట్స్ కోసం రిలీజ్ చేయడం లేదని అనౌన్స్ చేశారు. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను వచ్చే నెల 18వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాను డైరెక్టర్ క్రిష్ మొదలుపెట్టారు, కానీ బడ్జెట్ సమస్యల కారణంగా ఆయన తప్పుకోవడంతో, నిర్మాత ఏ.ఎమ్. రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించి సినిమాను పూర్తి చేశాడు. ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతోంది. మొదటి భాగం ఇప్పుడు రిలీజ్‌కు సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా వచ్చే నెల రిలీజ్ అయితే, ఈ నెల మొత్తం బాక్స్ ఆఫీస్ కాస్త డల్‌గానే ఉండే అవకాశం కనిపిస్తుంది. తెలంగాణ రాబిన్ హుడ్‌గా పేరున్న పండుగ సాయన్న బయోపిక్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు– గతంలో ప్రచారం జరిగింది. మొగల్ కాలంలో వారిని ఎదిరించి, దోచి, పేదలకు పంచిపెట్టాడని ప్రచారం ఉంది. ఈ పాత్రలో పవన్ కళ్యాణ్ ఒదిగిపోయాడని అంటు–న్నారు. మొత్తానికి, ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించే వరకు నమ్మలేం. అధికారికంగా ప్రకటించినా, సినిమా రిలీజ్ అయ్యే వరకు వస్తుందా లేదా అనేది చెప్పలేని పరిస్థితి.

# రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ లేనట్లేనా?



రామ్ చరణ్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఒక సినిమా రూపొందే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. నిజానికి అదేమీ లేదని అర్థమయ్యేలా త్రివిక్రమ్ తరపున నిర్మాత నాగ వంశీ ఒక ట్వీట్ వేశాడు. ప్రస్తుతానికి వెంకటేష్, జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను మాత్రమే త్రివిక్రమ్ ఫైనల్ చేశారని, ఆయనకు సంబంధించిన ఏ అప్‌డేట్ అయినా తాను సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తానని చెప్పాడు. అయితే, రామ్ చరణ్‌తో సినిమా ఉంటుందా, ఉండదా అనే చర్చపై అనేక వార్తలు వస్తున్నాయి.

కానీ, ఇప్పట్లో రామ్ చరణ్ త్రివిక్రమ్‌తో సినిమా చేసే అవకాశం లేదు. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా పూర్తయిన వెంటనే సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా సైన్ చేశాడు. ఆ సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాలనుకున్నాడు, కానీ కొన్ని అంతర్గత కారణాల వల్ల ఆ సినిమాను పక్కన పెట్టేశాడు. తాజా సమాచారం ప్రకారం, రామ్ చరణ్ సుకుమార్ సినిమా పూర్తయిన వెంటనే సందీప్ రెడ్డి వంగాతో సినిమా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ సినిమా దాదాపు ఫైనల్ అయినప్పటికీ, అధికారికంగా అనౌన్స్ చేయకపోతే నిజమని చెప్పలేం. కాబట్టి, త్రివిక్రమ్–రామ్ చరణ్ సినిమా ప్రస్తుతానికి ఆగిపోయింది. భవిష్యత్తులో ఉండొచ్చు లేదా ఉండకపోవచ్చు. త్రివిక్రమ్ చెప్పిన కథ రామ్ చరణ్‌కు నచ్చినప్పటికీ, అంతర్గత కారణాల వల్ల ఆ సినిమాను పక్కన పెట్టినట్లు– తెలుస్తోంది.



# అమితాబ్ వర్క్ హాలిక్

2గంటల్లోనే యాడ్ ఫిలిం పూర్తి చేశా అమితాబ్ బచ్చన్ 82 ఏళ్ల వయసులోనూ చలాకీగా చురుకుగా ఉంటారు. పని ఉంటే ఠక్కున పూర్తి చేస్తారు. సినిమా షూటింగ్‌లు కూడా ఇలాగే పూర్తి చేస్తారు. తన డైలీ లైఫ్ ÷–టసైల్‌ను తెలియజేస్తూ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ తరచూ బ్లాగ్‌లో పోస్టులు పెడుతుంటారు. తాజాగా ఆయన తన వర్క్ లైఫ్ గురించి పోస్ట్ పెట్టారు. సుమారు 2 గంటల్లోనే తాను చాలా వర్క్స్ చేశానని చెప్పారు. వర్క్‌లో తన స్పీడ్ చూసి ఒక దర్శకుడు చమత్కారం చేశాడని అన్నారు. ఇంత స్పీడ్‌గా వర్క్ చేయడం కరెక్ట్ కాదని దర్శకుడు తనతో చెప్పారని ఆయన పేర్కొన్నారు. పని చేయడంలో ఎంతో ఆనందం ఉంటుంది. కేవలం రెండు గంటల్లో ఐదు సినిమాలు, రెండు ఫొటోషూట్‌ల కోసం వర్క్ చేశా. అవన్నీ కూడా ఒక వాణిజ్య ప్రకటన కోసమే అయినప్పటికీ ఇంత త్వరగా వాటిని పూర్తి చేసినందుకు ఎంతో సంతోషంగా అనిపించింది. వర్క్‌లో నా స్పీడ్ చూసి దర్శకుడు, సిబ్బంది షాకయ్యారు. పని చేసే విధానాన్ని నేను పాడుచేస్తున్నానంటూ ఆయన చమత్కారం చేశారు. కానీ, నాకు మాత్రం ఇలా వర్క్ చేయడం చాలా సంతోషంగా అనిపించింది. సినిమా పైనే ఆధారపడే ఎంతోమంది కార్మికులను దృష్టిలో ఉంచుకుని వారి కోసమే నేను వరుస వర్క్స్ చేస్తున్నా అని అమితాబ్ బచ్చన్ పేర్కొన్నారు. తాను కెరీర్ ప్రారంభించిన నాటినుంచి ఇప్పటివరకూ సినీ ప్రపంచంలో తాను ఎన్నో మార్పులు చూశానని ఆయన రాసుకొచ్చారు. ఈ వయసులోనూ ఆయన వరుసగా ప్రాజెక్టులు చేయడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,